




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక








సంపుటి: 3 సంచిక: 312, పేజీలు - 08

ఆదివారం, ఫిబ్రవరి 25, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## ప్రజలు ఓటు వేసి గెలిపించింది ఇందుకేనా.?

4లో

## తెలంగాణ రియల్ ఎస్టేట్ ధరలు ధమాల్

8లో

## సెల్లార్ నిర్మాణాలపై అనుమతి తీసుకోవాలి

### - స్పష్టం చేసిన తెలంగాణ హైకోర్టు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :అపార్ట్‌మెంట్‌లోని బేస్‌మెంట్‌లో 2012 భవన నిబంధనల ప్రకారం

6లో



## వారసుల కోసం

# కాంగ్రెస్ సీనియర్ల కసరత్తు

### - ఒత్తిడికి హైకమాండ్ తలొగ్గుతందా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి కాస్త ఊపు ఉందని గట్టిగా నమ్ముతున్నారు. తమ వారసులను రాజకీయాల్లోకి తీసుకొచ్చి స్థిరపడేలా చేయడానికి ఇంత కంటే మంచి సమయం ఉండదని అనుకుంటున్నారు. సీనియర్ నేతలంతా లోక్ సభ ఎన్నికల్లో తమ వారసులకు లేకపోతే కుటుంబసభ్యులకు టిక్కెట్లు ఇవ్వాలని హైకమాండ్ పై ఒత్తిడి పెంచుతున్నారు. పార్టీని అంటి పెట్టుకుని ఉన్నాం కాబట్టి తమకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఉన్న పదిహేడు ఎంపీ సీట్లలో పది చోట్లకుపైగా ఎంపీ టిక్కెట్లు అన్నీ తమ వారసులకే కావాలని సీనియర్ నేతలు పట్టుబడుతున్నారు. దీంతో హైకమాండ్ తల పట్టుకోవాల్సి వస్తోంది.

#### తమ ఇలాఖాలో తమ కుటుంబసభ్యుడే ఉండాలని సీనియర్ల పట్టు

పార్లమెంటు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ సాగుతోంది. అన్ని చోట్లా తమ వారసుల్ని నిలబెట్టడానికి ఆయా ప్రాంతాల సీనియర్లు ప్రయత్నిస్తున్నారు. తమ వారసులకు టికెట్లు ఇవ్వాలంటూ పార్టీ సీనియర్లు అధిష్టానంపై ఒత్తిడి పెంచుతున్నారు. మరోవైపు టీపీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతున్నారు. దీంతో ఎంపీ అభ్యర్థుల ఎంపిక పార్టీకి కత్తిమీద సాములా తయారైంది. జనవరి చివరివారంలో ఎంపీ అభ్యర్థుల కోసం పార్టీ నేతల నుంచి కాంగ్రెస్ దరఖాస్తులను ఆహ్వానించింది. దాదాపు 800లకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వాటిని పరిశీలించి కొన్ని పేర్లను అధిష్టానానికి పంపింది. కానీ ఎలాంటి హడావుడి లేకుండానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డిని ప్రకటించడంతో అభ్యర్థుల ఎంపిక మరోసారి చర్చనీయాంశంగా మారింది. పార్టీ సీనియర్లు తమ వారసులకు, కుటుంబ సభ్యులకు ఇప్పించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు మొదలు పెట్టారు.

#### కాంగ్రెస్ టిక్కెట్ల కోసం భారీ డిమాండ్

ఈ సారి కాంగ్రెస్ పార్టీకి మెరుగైన అవకాశాలు ఉంటాయన్న అభిప్రాయంతో చాలా నియోజకవర్గాల్లో పోటీ కూడా ఎక్కువగానే ఉన్నది. ఇప్పటికే అనేకులు ఎంపీ టికెట్ ఆశించి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మరికొంత మంది వ్యాపారవేత్తలు కూడా హస్తం గూటికి చేరుకున్నారు. పార్టీ సీనియర్ నాయకులు ఉండనే ఉన్నారు. తమకు కాదంటే తమ వారసులకు టికెట్లు ఇవ్వాలని కోరుతున్నారు. అందులో నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి కె. జానారెడ్డి తమ వారసుని కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన కుమారుడు రఘువీర్‌రెడ్డి మిర్యాలగూడ అసెంబ్లీ టికెట్ ఆశించినప్పటికీ ఓ కుమారుడికి నాగార్జున సాగర్ టిక్కెట్ ఇవ్వడంతో పార్టీ పట్టించుకోలేదు. ఇప్పుడు ఆయనకు నల్లగొండ ఎంపీ టిక్కెట్ అడుగుతున్నారు జానారెడ్డి. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి వారసుల పోటు ఎక్కువైంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని మల్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ్ముడు ప్రసాదరెడ్డి ప్రయత్నిస్తున్నట్టు ఆ జిల్లాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నది. మెదక్ నియోజకవర్గం నుంచి తనకు ఎంపీ టికెట్ ఇవ్వాలంటూ మైనంపల్లి హన్మంతరావు అడుగుతున్నారు. అదే టికెట్‌ను తన కూతురు త్రిషలకు ఇప్పించుకునేందుకు

6లో

## ఒకేసారి 100 మంది

# అభ్యర్థుల ప్రకటన

### - ఫస్ట్ లిస్ట్ రెడీ చేస్తున్న బీజేపీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితాపై బీజేపీ కసరత్తు చేస్తోంది. వచ్చే వారం ఒకేసారి 100 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ లిస్ట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్లు కూడా ఉండనున్నాయి. వీళ్లతో పాటు మరి కొంత మంది కీలక నేతల పేర్లను ప్రకటించనున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ వచ్చే వారం భేటీ కానుంది. ఆ తరవాతే ఈ జాబితాని విడుదల చేయనుంది. మొత్తం 543 సీట్‌లున్న లోక్‌సభ ఎన్నికల్లో 370 చోట్ల కచ్చితంగా

6లో

## 99 మందితో టీడీపీ-జనసేన

# తొలి జాబితా

- జనసేనకు 24 అసెంబ్లీ, 3 ఎంపీ స్థానాలు
- మంగళగిరి నుంచి నారా లోకేశ్ పోటీ
- గుడివాడ అభ్యర్థిగా వెనిగండ్ల రాము





అమరావతి (ప్రశ్న న్యూస్) 118 మందితో కూడిన టీడీపీ, జనసేన తొలిజాబితాను ప్రకటించారు. ఈ మేరకు రెండు పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించి జాబితా విడుదల చేశారు. బీజేపీతో పొత్తు విషయంలో క్లారిటీ రాకపోవడంతో క్షేత్రస్థాయిలో ఉన్న గందరగోళ

6లో

## వీఐపీల డ్రైవర్లకు ప్రత్యేక పరీక్షలు

- లాస్య నందిత యాక్సిడెంట్ ఎఫెక్ట్
- వీఐపీల డ్రైవర్ల విషయంలో మంత్రి కీలక ప్రకటన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అతి చిన్న వయసులో ఎమ్మెల్యేగా గెలిచిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఊహించని రీతిలో కారు ప్రమాదానికి గురై మరణించటం అందరినీ

6లో

## వైఎస్ఆర్‌సీపీ మేనిఫెస్టోలో

# ఏ వరాలు ఉండబోతున్నాయి.?

### అమలు చేయలేకపోయిన హామీలను ఎలా సమర్థించుకుంటారు.?



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాజకీయ పార్టీలు ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎప్పుడో ఏడాది కిందటే సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టోను ప్రకటించి ఆరు గ్యారంటీలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. అప్పటికీ జనసేనతో పొత్తు ఖరారు కాలేదు. తర్వాత టీడీపీ, జనసేన కలిసి పోటీ చేయాలని నిర్ణయించాయి. ఉమ్మడి మేనిఫెస్టోను కూడా సిద్ధం చేస్తున్నారు.. ఆ సూపర్ సిక్స్ పథకాలకు అదనంగా మరికొన్ని పథకాలను చేర్చనున్నారు. అత్యంత ఆకర్షణీయంగా టీడీపీ, జనసేన మేనిఫెస్టోను తీర్చిదిద్దబోతున్నారు. అయితే అధికారంలో ఉన్న వైఎస్ఆర్‌సీపీ మేనిఫెస్టోపై మాత్రం ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. గత కొద్ది రోజులుగా రైతులకు రుణమాఫీ అంశంపై ఆ పార్టీ వర్గాలు బయటకు

6లో

## లాస్య నందిత కారు ప్రమాదం కేసులో

# దర్యాప్తు వేగవంతం

### బయటకొచ్చిన కీలక విషయాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదం కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఇప్పటికే కారు డ్రైవర్ ఆకాశ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ప్రమాదానికి సంబంధించిన వివరాలపై మరింత ఆరా తీస్తున్నారు. ప్రమాదం ఎలా జరిగింది? ప్రమాదం సమయంలో డ్రైవర్ ఆకాశ్ మద్యం సేవించి ఉన్నాడా? అనే వివరాలను సేకరిస్తున్నారు. ఆకాశ్ రక్త నమునాలను పరీక్షల కోసం పంపారు. ఆ వివరాలు అందితే ఘటన సమయంలో అతడు మద్యం సేవించి ఉన్నాడా? లేదా? అనే విషయం తేలనుంది. అలాగే డ్రైవర్ ఆకాశ్ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు.

#### కారును ఏ వాహనం ఢీకొట్టింది.?

ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పోలీసులు పరిశీలించారు. ఎమ్మెల్యే వెళుతున్న కారు ముందు వెళ్తున్న వెహికల్‌ను ఢీకొట్టడంతో రెండో లైనులో వెళ్తోన్న వెహికల్ రెయిలింగను ఢీకొని ఆగినట్లు గుర్తించారు. అలాగే ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి 500 మీటర్ల దూరంలో కారుపై రాక్ శాండ్ పడి ఉన్నట్లు గుర్తించారు. దీంతో పాటు కారు స్పేర్ పార్టులు కూడా అక్కడ లభించాయి. దీంతో లాస్య నందిత ప్రయాణిస్తున్న కారును ఏ వాహనం ఢీకొట్టి ఉంటుందనే దానిపై ఆరా తీస్తున్నారు.

6లో

## ధరణిపై సీఎం

# రేవంత్ రెడ్డి సమీక్ష

### - భూ సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయం

- పెండింగ్ దరఖాస్తులకు వెంటనే పరిష్కారం
- మార్చి మొదటి వారంలోనే తగిన ఏర్పాట్లు
- మెరుగైన రెవిన్యూ రికార్డుల నిర్వహణకు చట్ట సవరణ
- ధరణి పోర్టల్ ఏజెన్సీపై సమగ్ర విచారణకు ఆదేశం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ధరణి వెబ్‌సైట్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని మండల కేంద్రాల్లో ధరణి సమస్యల పరిష్కార కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ధరణిలో లోపాలు ఉన్నాయని ధరణి కమిటీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చింది. మార్చి మొదటివారం నుంచి ధరణి సమస్యలు పరిష్కరించాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల్లోనే ధరణి సమస్యల పరిష్కార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ధరణి పోర్టల్‌లో ఏకంగా 2.45 లక్షల కేసులు పెండింగ్ లో ఉన్నట్లు కమిటీ గుర్తించింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమల్లోకి వచ్చిన ఆర్వోఆర్ చట్టంలో లోపాలు ఉన్నాయని

6లో

## ఐపీసీ, సీఆర్పీసీ స్థానంలో

# కొత్త క్రిమినల్ చట్టాలు

- జులై 1 నుంచి అమల్లోకి
- బ్రిటీష్ కాలం నాటి పాత చట్టాల్లో మార్పులు
- జూలై 1 నుంచి కొత్త నేర చట్టాలు అమల్లోకి
- మారిన సెక్షన్లు, నిబంధనలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జూలై 1 నుంచి దేశంలో కొత్త చట్టాలు అమల్లోకి రానున్నాయి. బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాలను కేంద్రం పూర్తిగా ప్రక్షాళించింది. వలస పాలన నాటి 3 నేర చట్టాల స్థానంలో మూడు కొత్త చట్టాలను తీసుకొచ్చింది. ప్రస్తుత పరిస్థితులకు, సవాళ్లకు తగినట్లు కొత్త చట్టాల్లో అనేక నిబంధనలను ప్రవేశపెట్టారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న భారతీయ శిక్షాస్మృతి, నేర

6లో



## సమ్మక్క సారలమ్మ వనప్రవేశం

### - ముగిసిన మేడారం మహా జాతర



మేడారం (ప్రశ్న న్యూస్) మేడారం మహాజాతర శనివారంతో ముగిసింది. మూడురోజుల పాటు భక్తుల పూజలందుకున్న సమ్మక్క-సారలమ్మ వనప్రవేశంతో జాతర పరిసమాప్తమైంది. వన ప్రవేశంతో బుధవారం సారలమ్మ తర్వాత మహాజాతర లాంఛనంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. గురువారం

6లో

## తెలుగు రాష్ట్రాల హామీలను గాలికొదిలేసిన కేంద్రం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి ఆంధ్ర ప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్ర ల ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లు విడిపోక ముందు చేసిన వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏమైందని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ఉక్కు పరిశ్రమను మూసి వేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నేతలు అమలు చేయాలని ఆయన కోరారు. రాజకీయ పార్టీలు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడం లేదని ఆయన విమర్శించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ పాలన గురించి ప్రజలు ఏమని ప్రశ్నిస్తున్నారో తెలుసుకోవాలని ఆయన కోరారు. సౌత్ ఇండియా జెఏసి నేత చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల హక్కులను ప్రభుత్వాలు కాల రాయాలని చూస్తే సహించేది లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను,రాయలసీమ హక్కులను, ఆంధ్రప్రదేశ్ హక్కులను కేంద్ర ప్రభుత్వం కాపాడాలని ఆయన కోరారు రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రెండు రాష్ట్రాలు విడిపోక ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రులు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. రెండు రాష్ట్రాలు విభజన జరిగినప్పుడు ఇచ్చిన హామీలను, ప్రజల హక్కులను కాల రాస్తే ప్రజల ఆగ్రహం తప్పదని హెచ్చరించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల హక్కులను విభజన హామీలను అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రానికి వంట గ్యాస్ ను ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల నుంచి తరలించబోతున్నాడని ఇక తెలుగు రాష్ట్రల ప్రజలకు గ్యాస్ అందించడం లేదని ఆయన విమర్శించారు .దేశ రాష్ట్ర రాజకీయాలు ముందు స్వార్థంతో కూడిన విమర్శ చేస్తున్నారె తప్ప అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. 13 కోట్ల ప్రజల హక్కులను కాపాడాలన్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దర్శించుకున్న శ్రీధర్ బాబు తల్లి ప్రజాసేవలో తనయులు

### తరించిపోతున్న తల్లి హృదయం



మంథని( ప్రశ్న న్యూస్ ) దివంగత శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు సతీమణి దుద్దిళ్ల జయప్రద శనివారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవ కార్యక్రమాల్లో పాల్గొంటున్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శీను బాబులు తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తుండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు. అలాగే శీను బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలను ప్రసాదించాలని ఆ స్వామి వారిని కోరుకున్నారు. భర్త శ్రీపాదరావు జీవించి ఉన్న సమయంలో నిరంతరం ప్రజాసేవలోనే కాలం గడిపారని, అలాంటి లక్షణాలు తమ కుమారులకు అందడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్ బండారి ప్రసాద్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం విశేష సంఖ్యలో హాజరైన భక్తులు



మంథని( ప్రశ్న న్యూస్ )మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాఘ మాసం పౌర్ణమి తిథి రోజున సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఎంతో శ్రేయస్కారం. ప్రతినెలా పౌర్ణమి రోజున ఇక్కడి ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రోజున కీర్తిశేషులు మహావాది నరసయ్య గారి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు మహావాది సరోజినీ దేవి, సుధీర్, సతీష్, విజయ్ లు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకు సాయిబాబా కు హారతి మంత్రపుష్పం అంతరం అభిషేకంఆలయ అర్చకులు వోజ్జల సీతారాం, రామడుగు శ్రీనివాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ - సత్యనారాయణ అన్ని రకాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోనీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు కందుల కూచిపూడి నాట్యాలయం గురువర్యులు జి.రవి శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆధ్యంతం అలరించింది. మూషిక వాహన, పుష్పాంజలి, నమశ్శివాయతే,గరుడ గమన, కులుకాగా నడవరో, వెడెలెరా వయ్యారాలు,వినరో భాగ్యము,జనుత శబ్దం,అష్టపది,కృష్ణ శబ్దం, రామాయణ శబ్దం మొదలైన అంశాలను ఆధ్య, కీర్తి,పూజ్య, హర్షిత, ప్రణవి, అక్షిత, మణిమాల, హేమ, శ్రీయ, తన్మయి, మధు వైష్ణవి, కృతి, లలిత, సుప్రియ, వెల్లి, కనిష్క సాహితి, సంహిత, లేఖ, తరిని, జోషి మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

## క్రీడల వలన శారీరక శ్రమతో పాటు మానసిక దృఢత్వం లభిస్తుంది

### - శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనీ పార్క్ లో దీప్తి శ్రీనగర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ 2024,ఈరోజు ప్రారంభించారు.దానిలో భాగంగా విన్నర్స్ గా కేపీ కంగారు,రన్నర్స్ గా మాస్టర్ బ్లాస్టర్స్ సెకండ్ రన్నరఫ్ గా చౌదరి వారియర్స్ గెలుపొందారు.విజేతలకు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తో కలిసి బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ క్రీడల వలన శారీరక శ్రమతో పాటు మానసిక దృఢత్వం లభిస్తుంది అని, క్రీడలు మానసిక ఉల్లాసంను పెంపొందిస్తాయి అని, స్నేహ భావం పెంపొందుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. యాంత్రిక జీవనంలో ప్రజలకు క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయి అని ప్రతి ఒక్కరు ఎదో ఒక క్రీడను ఎంచుకొని ఉన్నత స్థితిలోకి రావాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ డిఎస్పి సుంకర సత్యనారాయణ, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్,రాఘవేంద్రరావు, ఓం ప్రకాష్ గౌడ్ ,చంద్రశేఖర్, రామారావు, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ జగదీష్, సెక్రటరీ దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర రావు,ట్రెజరర్ శ్రీరామ్ అడ్వైజర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

### ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉండాలి

### రాజీ మార్గమే రాజ మార్గం జిల్లా ఎస్పీ బాలస్వామి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )వచ్చే నెల 09-03-2024 నాడు జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా ఎస్.పి డా.శ్రీ.బి.బాలస్వామి ఐ.పి.ఎస్. ఈ రోజు జిల్లా డి.ఎస్.పి లు,సి.ఐ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి రాజీ పడే కేసులలో తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ పడేలా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్.పి డా.శ్రీ.బి.బాలస్వామి మాట్లాడుతూ.రాజీపడే కేసులలో రాజీపడేటట్లు ఫిర్యాది మరియు ముద్దాయి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడే అవాకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని జిల్లా సిబ్బందిని మరియు కోర్ట్ కానిస్టేబుళ్లను ఎస్.పి ఆదేశించినారు, అలాగే నేషనల్ లోక్ అదాలత్ కేసులో రాజీ అయ్యేటట్లు ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.వో లు ఛాలెంజ్ గా తీసుకొని కేసుల్లో ఉన్న ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. మెగా లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకూ ఎక్కువ కేసులు రాజీ చేయించాలన్నారు. రాజీ పడదగిన కేసుల్లో ఉన్నవారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని సూచించారు. లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. న్యాయస్థాన అధికారులతో లైజనింగ్ ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు డిస్పోజల్ అయ్యేటట్లు చూడాలని తెలిపారు. నేరస్తులకు పోక్సో, మర్డర్, రేప్, మరియు ఇతర గ్రేవ్ కేసులలో నేరస్తులకు శిక్షలు పడేలా సాక్షులకు బ్రీఫింగ్ ఇవ్వాలని సూచించారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు.

## అభివృద్ధి పథంలో మెదక్

### - ఏడుపాయల నుండి మెదక్ దాకా అన్నింట్లో ముందడుగు

### - ఎమ్మెల్యే రోహిత్ రావు కృషి ప్రశంసనీయం

### - మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ హాఫీజ్ మోల్సాబ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ హయాంలో మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆ పార్టీ మెదక్ బ్లాక్ అధ్యక్షుడు మహమ్మద్ హాఫీజ్ తెలిపారు. శనివారం నాడు ఆయన మెదక్ లో విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో సిద్దిపేట మాత్రమే అభివృద్ధి చెందిందని, మెదక్ పూర్తిగా వెనుకబడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రాంతాల సభతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రౌత్ చొరవతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన ప్రశంసించారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి మాత్రమే ఉందని, భారతీయ రాష్ట్ర సమితి నాయకులు మెదక్లు తీవ్ర అన్యాయం గురి చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ఏడుపాయల నియోజకవర్గ అభివృద్ధి కోసం సర్వ చూపటంతో పాటు మెదక్ పట్టణంలో సుందరీ కరణ పనులు ముమ్మరంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో మైనంపల్లి హనుమంతరావు సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గా అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా నేతలు ములుగు రావాలని ఆయన కోరారు.

## ప్రజాస్వామ్యం లో ప్రజలే ప్రభువులు జిల్లా అదనపు కలెక్టర్ రమేష్.




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల మెదక్ లో శనివారం స్వీప్ అధ్వర్యంలో లో" లెక్చర్ ఆన్ డెమోక్రసీ "అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో ఉన్న ప్రజాస్వామ్యం ప్రపంచ అన్ని దేశాలకన్న గొప్పది అని అన్నారు.కులం ,మతం ఆధారంగా కాకుండా ఒక వ్యక్తి కి ఒకే ఓటు విధానం ఇవ్వడం గొప్ప విశయ మన్నారు.18 సం: నిండిన వారు ఓటరుగా నమోదు కావాలని, 1,ఏప్రిల్ 2024 వరకు 18 సం: వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ లో జిల్లా రాష్ట్ర స్థాయి లో రెండవ స్థానం రావడం గొప్ప విషయమన్నారు.అలాగే ఇపుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జిల్లా లో 100 శాతం పోలింగ్ తో రాష్ట్ర%శీ% లో మొదటి స్థానం రావాలని అన్నారు. ప్రజాస్వామ్యం పై విద్యార్థుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ తిలకించారు.ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి రాజీ రెడ్డి , కలశాల ప్రిన్సిపాల్, కలశాల లెక్చరర్లు,విద్యార్థులు పాల్గొన్నారు

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పనిచేస్తాం

### -పీసీసీ ప్రధాన కార్యదర్శి జెరిపెటి జైపాల్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని ఆ పార్టీ టి పిసిసి, ప్రధాన కార్యదర్శి జెరిపేటి జైపాల్ అన్నారు. శనివారం సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి విజయాన్ని చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జరిపేటి రామచంద్ర రాజు, శేరిలింగంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్, చందానగర్ డివిజన్ అధ్యక్షుడు ఆలీబాబా, ఖాజాజిముద్దీన్,డిసిసి మైనారిటీ ప్రధాన కార్యదర్శి,ఇలియా షరీఫ్,ఏ బ్లాక్ అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మియాపూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ చదువుతున్న విద్యార్థులకు సినాప్సిస్ సాఫ్ట్ వేర్ సంస్థ వారి సౌజన్యంతో %చీఱతీఋఅ.శీతీస్త్ర% ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థ, 3 అదనపు తరగతుల గదులు, సైన్స్ లాబ్ పరికరాలు,గ్రీన్ బోర్డ్ లను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సినాప్సిస్ సంస్థ వారు పేద విద్యార్థులకు, పేద ప్రజలకు సామజిక సేవ కార్యక్రమాలు చేయడం చాల అభినందనీయమని సమాజము కోసం ఎదో చేయాలనే తపన వలన సమాజ హితం సమాజ సేవలు చేయడం చాల గొప్ప విషయం అని, సినాప్సిస్ ఓదార్యం చాలా గొప్పది అని,ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుడదనే ఉద్దేశ్యంతో సినాప్సిస్ సంస్థ వారు ఎంతో ఓదార్యం తో పేద విద్యార్థులకు మేలు కలిగే విధంగా ఈ రోజు పాఠశాల ప్రాంగణంలో సోలార్ వ్యవస్థ ను 3 అదనపు తరగతుల గదుల నిర్మాణం చేపట్టడం జరిగినది అని, సైన్స్ ల్యాబ్ పరికరాలు,అన్ని తరగతి గదులలో కొత్త గ్రీన్ బోర్డు లు ఏర్పాటు చేయడం,వితరణ గా ఇవ్వడం చాలా గొప్ప విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. వీటిని చక్కగా సద్వినియోగ పర్చుకొని మంచిగా చదివి తల్లిదండ్రులకు ,సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు అదేవిధంగా సినాప్సిస్ సంస్త ఎంతో సహృదయం తో, సామాజిక దృక్పథంతో సి ఎస్ ఆర్ పేద విద్యార్థులకు చక్కటి మౌలిక వసతులు వితరణ ఇవ్వడం చాలా గొప్ప విషయం అని ,ఉదరత కు చాలా అభినందనియం అని,ఎమ్మెల్యే గాంధీ సినాప్సిస్ సంస్థను ప్రత్యేకంగా అభినందించారు.అలాగే ప్రతి ఒక్కరు సమాజం కొరకు చేయూతనందించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సినాప్సిస్ సంస్థ సైట్ డైరెక్టర్ నరేంద్ర, సీనియర్ మేనేజర్ నర్సింహ, నిర్మాణ్ సంస్థ కో ఆర్డినేటర్ అనురాధ, భార్గవ రామ్,భగవాన్,ప్రధాన ఉపాధ్యాయురాలు వసుంధర దేవి, ఉపాధ్యాయులు బాల్ రెడ్డి ,మదన్ మోహన్సత్యనారాయణరావు ,వీణ,గౌసియా, మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కిరణ్ యాదవ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్,చంద్రిక ప్రసాద్, మహేందర్ ముదిరాజ్, మహమ్మద్ ఖాజా, స్వరూప, ముజీబ్, రోషన్,తిమ్మరాజు, శ్రీ శైలం, రామకృష్ణ,గోల్కొండ రాజు,సాయి,శివ ముదిరాజ్, నరేష్ ,చిరు,బాబు రావు,తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# పక్కా ప్రణాళిక లేకపోవడమే ఇబ్బంది

వ్యవసాయ ప్రణాళికలను తయారు చేయకుండా రైతుల ఇష్టా నిష్టాలపై వ్యవసాయ ఉత్ప త్తులను సాగించింది. అంత కుముందు ఉన్న వ్యవసాయ ప్రణాళికలను 2021 ?22 నుండి పూర్తిగా ఎత్తి వేసింది. మార్కెట్ ధరలను బట్టి రైతులు పంటలు పండించడమే తప్ప ప్రణాళికా బద్ధంగా వ్యవసాయ ఉత్పత్తి జరగలేదు. వ్యవసాయ ప్రణాళిక ద్వారా రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు చేయాలని జరిపిన ఆందోళనలు ప్రభుత్వం పట్టించుకోలేదు. వరి, పత్తి పంటలకు ఇచ్చిన ప్రాధాన్యం ఇతర పంటలకు ఇవ్వలేదు. రాష్ట్రంలో సాగుభూమి 21163 లక్షల ఎకరాలు కాగా, వాస్తవంగా సాగుచేసింది 11123 లక్షల ఎకరాలు మాత్రమే. అందులో యాసంగి 70 లక్షల ఎకరాలు మాత్రమే సాగయింది. అనగా వానాకాలం, యాసంగి కలిసి 200 లక్షల ఎకరాలు మాత్రమే సాగయింది. చాలామంది రైతులు చవిటి భూములలో కూడా పత్తి లాంటి పంటలు వేసి నష్టపోతున్నారు. ఏ భూమిలో ఏ పంటలు వేయాలన్నది భూసార పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలి. భూసార పరీక్షలు జరిపి రైతులకు 'సాయిల్ హెల్త్ కార్డు' ఇవ్వాలి. భూసార పరీక్షలు జరపడం పదేళ్లుగా అమలు చేయనందున రైతులు తమకు తోచిన పంటలు పండిస్తున్నారు. పప్పులు, నూనెలు, ముతకధాన్యాల ఉత్పత్తులు హెచ్చుతగ్గులకు గురవు తున్నాయి. ముతక ధాన్యాల ఉప ఉత్పత్తులు దిగుమతులు చేసుకుంటున్నాము. ఒకవైపున జనాభా 1.9 శాతం పెరుగుతుండగా వ్యవసాయ భూమి విస్తీర్ణం తగ్గుతున్నది. పెరుగు తున్న జనాభాకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకతలు నిరంతరం పెరగాలి. ఇందుకుపంటల పరిశోధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి. 2014 తర్వాత నుంచి వ్యవసాయ పరిశోధనా ఫలితాలను కూడా దిగుమతి చేసు కున్నాము. మోన్‌శాంటో, డ్యూపాంట్, కార్గిల్, సింజెంటా, బేయర్ లాంటి సంస్థలు వ్యవసాయ పరిశోధనలు చేసి లాభాలు సంపాదిస్తున్నాయి. రాష్ట్ర వాతావారణానికి అనుకూలంగా ప్రాంతీయంగా వ్యవసాయ పరిశోధనలు జరగాలి. ఇతర దేశాలలోని పరిశోధనా ఫలితాలను వినియోగించడం ద్వారాపంటల ఉత్పత్తులు దెబ్బతిని రైతులు నష్ట పోతు న్నారు. ప్రతి మూడువేల ఎకరాలకు ఒక ఏఈఓను (వ్యవసాయ విస్తరణాధికారి) నియమించాలని రైతులు ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ నేటికీ తగినంతమంది వ్యవసాయ అధికారులను గత ప్రభుత్వం నియమించలేదు. హార్టికల్చర్ శాఖలో 2179 పోస్టులకు గాను 901 ఖాళీగా ఉన్నాయి. వ్యవసాయ శాఖలో 2,800 పోస్టులు ఖాళీలున్నాయి. రాష్ట్రంలో 1,167 గోదాముల ద్వారా 24.74 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సౌకర్యాన్ని కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో 2014 వరకు 710 గోదాములలో 7.39 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే ఉంది. ఆ తర్వాత ప్రకటించిన 457 గోదాముల నిర్మాణం నేటికీ పూర్తికాలేదు. వ్యవసాయ ఉత్పత్తులను గ్రేడింగ్ చేసి బాక్సులు లేదా సంచులలో నింపి గోదాములలో నిల్వ చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెస్ చేసి అదనపు ఆదాయం వచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించి ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి.వ్యవసాయ ప్రణాళికలో పంట రుణాలుఅత్యంత కీలకమైనవి. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం బ్యాంకుల వాణిజ్య వ్యాపారంలో 40 శాతం వ్యవసాయ రంగానికి రుణాలివ్వాలి. అందులో 18 శాతం పంటరుణాలు ఇవ్వాలి. అందుకు తగినవిధంగా ప్రతి ఏటా మే నెలలో వ్యవసాయ రుణ ప్రణాళికను తయారుచేయాలి. కానీ వ్యవసాయ శాఖ ఆగస్టులో రుణప్రణాళికను విడుదల చేస్తున్నది. వ్యవసాయ బడ్జెట్ తగినంత కేటాయించకపోవడం వల్ల వ్యవసాయా భివృద్ధికి, నూతన టెక్నాలజీని వినియోగించడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. 2023?24లో రూ. 18,370 కోట్లు కేటాయింపులు చూపారు. కానీఇందులో రైతుబంధు రూ. 11,704 కోట్లు, రైతు బీమా రూ. 1,167 కోట్లు, వ్యవసాయ రుణమాఫీ రూ. 4,692 కోట్లు, మొత్తం రూ. 17,565 కోట్లు కేటాయించారు.

ఈ పథకా లను మినహాయిస్తే వ్యవసాయానికి కేటాయించింది రూ. 807 కోట్లు మాత్రమే. వ్యవసాయ ప్రణాళికను శాస్త్రీయంగా రూపొందించడం వలన వ్యవసాయ ఉత్పత్తులు పెరగడానికి రాష్ట్రంలో వాతావరణ అనుకూలత ఉంది. సమ శీతోష్ణ వాతావరణం వలన రాష్ట్రంలో విత్తనోత్పత్తితో పాటు వాణిజ్య పంటలకు, హార్టికల్చర్ పంటలకు అవకాశాలున్నాయి. వాతావరణాన్ని బట్టిపంటలు పండించేందుకు తగిన శిక్షణనివ్వాలి. ప్రభుత్వ రంగంలోని పరిశోధనా కేంద్రాలకు శాస్త్ర వేత్తలను, నిధులను కేటాయించి అధికోత్పత్తికి దోహదం చేయాలి.

# రిటైర్ అయ్యి ఇంటి దగ్గర ఉంటున్న వాళ్ల కోసమే ఈ స్పెషల్ సర్వీస్!

మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు.సీనియర్ సిటిజన్లకు పెన్షన్లు వస్తుంటాయి. ఎంతోకొంత పొదుపు సొమ్మూ ఉంటుంది. లేనిదల్లా.. ఉత్సాహమే. ఆ ఒక్కటి అందించగలిగితే.. అరవైలలో ఇరవై వచ్చేస్తుంది. బాక్సర్ వేసుకుని, బ్యాక్‌ప్యాక్ తగిలించుకుని టూర్లకు సిద్ధం అవుతారు. ఢిల్లీకి చెందిన 'సీనియర్ వరల్డ్' అనే సంస్థ ఆ వయోధిక యాత్రికులకు టూర్ ఆపరేటర్‌గా వ్యవహరిస్తుంది. రంగురంగుల చేపలు, పగడాల దిబ్బలతో కనువిందు చేసే సముద్ర గర్భంలో ఈదులాడటం అంటే కలల ప్రపంచంలో అడుగుపెట్టడమే. కాకపోతే.. సాహస విన్యాసాలు చేయడం, పర్వతాలను అధిరోహించడం పెద్దలకు తలకుమించిన పనిలా అనిపిస్తుంది. అంతరిస్కె ఎందుకని.. ఏ కాశీయాత్రకో





పరిమితం అవుతారు. ఇప్పుడు అదంతా గతం. వృద్ధులను సుదూర పర్యటనలకు తీసుకెళ్లడానికి, వారికి సాహసకృత్యాలను పరిచయం చేయడానికి కొన్ని సంస్థలు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించాయి. వాటిలో ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌కు చెందిన'సీనియర్ వరల్డ్' ప్రముఖమైంది. దీన్ని రాహుల్ గుప్తా, ఎంపీ దీపు అనే జంట ఆంత్రప్రెన్యూర్స్ ప్రారంభించారు. మొదట్లో సంస్థ సేవలు ఆన్‌లైన్‌లో వృద్ధులకు జీవనశైలి చిట్కాలు అందించడానికి, అవసరమైన వస్తువులు సరఫరా చేయడానికే పరిమితం. క్రమంగా యాత్రలకూ విస్తరించారు. తొలి ప్రయాణికులు ఢిల్లీ వాస్తవ్యులైన.. కెకె రిఖీ, ఆయన భార్య సుధ. ఇద్దరూ 70లలో ఉన్నవాళ్లే. రిఖీ ఆర్మీ ఉద్యోగి కావడంతో క్షణం కూడా తీరిక ఉండేది కాదు. దీంతో ఆ దంపతులు తరచూ తమ పర్యటనలను వాయిదా వేసుకునేవారు. ఆ వెలితిని తీర్చుకునేందుకు రిఖీ రిటైర్మెంట్ తర్వాత.. సీనియర్ వరల్డ్‌ను ఆశ్రయించారు. గడచిన రెండేండ్లలో మూడుసార్లు ప్రపంచాన్ని చుట్టొచ్చారు ఇద్దరూ. సీనియర్ వరల్డ్ ఇప్పటివరకు 200కు పైగా ట్రిప్పులు వేసింది. వీటిలో భూటాన్, ఇండోనేసియా, సింగపూర్, కెన్యా సహా పాతిక విదేశాలు ఉన్నాయి.

సుదూర ప్రయాణాలు పెద్దలకు సవాలే. ఓ వయసుకు వచ్చాక ఏదో ఒక ఆరోగ్య సమస్య వారిని ఇబ్బందిపెడుతూ ఉంటుంది. అందుకే, పర్యాటక బృందం బాగోగులు చూసుకోవడానికి ఓ నిపుణుడైన కేర్ మేనేజర్ ఉంటాడు. 'ఎన్నో ఏండ్ల నుంచీ కలలుగా మిగిలిపోయిన యాత్రా స్వప్నాలను నిజం చేయడమే మా లక్ష్యం. ప్రయాణికుల భద్రత మా తొలి ప్రాధాన్యం' అంటారు సీనియర్ వరల్డ్ సహ-వ్యవస్థాపకురాలు దీపు. ఇటీవలి పర్యటనలో ఒక యాత్రికుడికి కౌలాలంపూర్‌లో గుండెపోటు వచ్చింది. టూర్ మేనేజర్ అతని సంరక్షణ బాధ్యతలు తీసుకున్నాడు. ప్రాణాలనూ కాపాడాడు. ఇప్పటివరకు 5,000 మంది పెద్దలు 'సీనియర్ వరల్డ్' సేవలను వినియోగించుకున్నారు. చార్జీలు.. ఐదు రాత్రులకు ఒక్కరికి 50,000 రూపాయల నుంచి చార్జీలు మొదలవుతాయి.

### వృద్ధాప్యం భారం కావొద్దు..

గురుగ్రామ్‌లో 2006లో ఓ టెలికాం కంపెనీలో పనిచేస్తున్నప్పుడు.. దీపు, గుప్తా తొలిసారి కలుసుకున్నారు. ఇద్దరివీ ఒకే రకం ఆలోచనలు. పెద్దలు తమ జీవితాన్ని తమకు నచ్చినట్టు, ఎవ్వరి మీదా ఆధారపడకుండా గడిపేట్టు ఓ ప్రాజెక్ట్ డిజైన్ చేయాలని భావించారు. తమ కార్పొరేట్ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూనే పెద్దల కోసం పనిచేసే దిశగా అడుగులు వేశారు. సాధారణంగా వయసు మీద పడుతున్న కొద్దీ శారీరక, మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఇట్టే కుంగుబాటుకు లోనవుతారు. కాబట్టి, పెద్దలు వృద్ధాప్యాన్ని భారంగా భావించకుండా, దాన్నో సానుకూలమైన మార్పుగా భావించేలా.. తమ సేవలను అందుబాటులోకి తెచ్చారు. వారికి నమ్మకమైన సేవలను అందిస్తూ మన్ననలను చూరగొన్నారు. అలా సీనియర్ వరల్డ్‌ను ఫేస్‌బుక్‌లో అనుసరించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది.

ఇప్పుడు దాదాపు మూడు లక్షలకు చేరుకుంది. దీపు, గుప్తా తమ సంస్థను ఎక్స్‌ప్రెస్, ఎంగేజ్, ఎక్స్‌ప్లోర్, ఎంజాయ్ అనే నాలుగు 'ఈ'ల చుట్టూ నిర్మించుకున్నారు. అన్నట్టు వీరికి 'సిల్వర్ వింగ్స్' అనే యాప్ కూడా ఉంది. దీని ద్వారా వివిధ ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నారు. ఇందులో పజిల్స్, క్విజ్‌లు, ఫిట్‌నెస్ చిట్కాలు, ధ్యానం, ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలు ఉంటాయి. అలా వృద్ధులుమానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా తమవంతు ప్రయత్నిస్తున్నారు.

సామాజికంగా చురుగ్గా ఉండేందుకు సాయపడుతున్నారు. మలిసంధ్యలో ఉన్నవారికి.. ప్రపంచం ఎంతో అందమైందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 'ఇలాంటి సంస్థలు అందుబాటులో ఉంటే మన సంశయాలన్నీ పక్కన పెట్టేసి ప్రతి క్షణాన్నీ పరిపూర్ణంగా ఆస్వాదించవచ్చు' అంటారు గురుగ్రామ్‌కు చెందిన 70 ఏండ్ల పరమ్‌జీత్ ఖరల్. ప్రయాణాలు మనిషికి కొత్త గాలిని పరిచయం చేస్తాయి. కొత్త జ్ఞాపకాలను మూటగట్టి ఇస్తాయి. ఈ దశలో వయోధికులకు కావలసింది కూడా ఆ కొద్దిపాటి మార్పే.

# తరచూ పచ్చికొబ్బరి తింటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందా..?



పచ్చి కొబ్బరి..! కొందరు ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని, ఒంట్లో చెడు కొవ్వు పెరుగుతుందని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. మరె నిజంగానే పచ్చికొబ్బరితో ఆరోగ్య సమస్యలు వస్తాయా..? శరీరంలో చెడు కొవ్వు పేరుకపోతుందా..? అంటే.. ఆరోగ్య నిపుణులు కాదని చెబుతున్నారు. పైగా పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్‌గా పని చేస్తుందని చెబుతున్నారు. కాబట్టి పచ్చి కొబ్బరితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

### రోగ నిరోధక శక్తి వృద్ధి

పచ్చి కొబ్బరిని తరచూ తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

### మంచి కొలెస్ట్రాల్ పెంపు

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణశక్తికి ఊతం

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సంబంధ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

### అదుపులో థైరాయిడ్

చాలా మంది థైరాయిడ్ సమస్యతో బాధ పడుతూంటారు. ఇలాంటి వారికి పచ్చి కొబ్బరి బాగా సాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే పోషకాలు థైరాయిడ్ ను తగ్గిస్తాయి.

### మెదడు ఆరోగ్యం

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. చురుగ్గా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి తీవ్రమైన మతిమరుపు సమస్యలు రాకుండా ఉంటాయి.

### పిల్లల ఎదుగుదలకు

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరితో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి లభిస్తుంది.

### చర్మ సౌందర్యం

పచ్చి కొబ్బరి తరచూ తినడం వల్ల చర్మం, కేశాలు ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతమవుతుంది.

వృద్ధాప్య ఛాయలు తొందరగా దరి చేరకుండా ఉంటాయి. జుట్టు రాలే సమస్య ఆగిపోతుంది.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# ప్రజలు ఓటు వేసి గెలిపించింది ఇందుకేనా.?

- బస్ స్టాప్ ను పట్టించుకునే నాధుడే లేడు
- బస్ స్టాప్ లను కూడా ఏర్పాటు చేయలేని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు
- ఎండలో ఎండాలి, వర్షానికి తడవాలి ఇలా ఉన్నాయి మన బస్ స్టాప్ ల తీరు
- రెండుసార్లు గెలిచిన బస్ స్టాప్ ను మరమ్మత్తులు చేయలేని దుస్థితిలో మల్లాపూర్ కార్పొరేటర్
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పందించే నా.? సమస్య తీర్చినా.?





**నాచారం(ప్రశ్న న్యూస్)** పేరుకు అంతర్జాతీయ నగరం కానీ సామాన్య ప్రజలకు బస్ స్టాప్ లు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి. నిలువ నీడ లేదు కూర్చునే చోటు లేదు అసలు అది బస్ స్టాపేనా అనే విధంగా ఉంది అశోక్ నగర్ బస్ స్టాప్ పరిస్థితి. రెండుసార్లు బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అభివృద్ధిని గాలికి వదిలేసి సమస్యలను బుట్ట దాఖలు చేసి డివిజన్ అభివృద్ధి కాగితాలకే పరిమితం చేసి సొంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రజలే కదా వారు ప్రశ్నించినప్పుడు చూద్దాంలే అన్న చందంగా పాలకుల ప్రవర్తన మారింది. ఇదిలా ఉంటే అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి కనీసం వాటి నుంచైనా ప్రభుత్వం లబ్ధి పొంది ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిద్దామనే ఆలోచన కూడా పాలకులకు అధికారులకు లేకుండా పోయింది. పాలకులు అందరూ మావాళ్లే అంటూ ప్రభుత్వ ఆదాయానికి వారే అక్రమ మార్గాలలో గండి కొడుతున్నారు. అందరూ మా వాళ్ళు అంటున్న పాలకులు అందరినీ సమానంగా చూడాలి కదా.? అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మిస్తున్న వారు పాలకులకు మన వారు అవుతున్నారు. సామాన్య ప్రజలు మండుటెండలో బస్సు కోసం ఎదురుచూస్తున్నారు మరి వీరు ఎవరు మన ప్రజలే కదా. బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి కదా. ఈ అవగాహన కార్పొరేటర్ కు ఉండాలి కదా. మరి ఎందుకు లేదు.? అంటే ఆయనకు ప్రజల సమస్యల మీద బాధ్యత లేదా. రెండోసారి గెలిపించారు ఇందుకేనా అక్రమ నిర్మాణాల మీద ఉన్న శ్రద్ధ కార్పొరేటర్ కు ప్రజల సమస్యలపై లేకపాయే ఇదే నా పాలన అంటే గిట్లనే నా చేస్తే అంటూ ప్రజలు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్ స్టాప్ లో నిలబడే సామాన్య ప్రజలు ఓటు వేసి గెలిపించారు అన్న విషయం పాలకులకు గుర్తు ఉందా.? ఇప్పటికైన ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గ సమస్యలపై స్పందించి బస్టాపులను మరమ్మత్తులు చేయించి రాబోయే ఎండాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుకుందాం. ఎందుకంటే కార్పొరేటర్లకు ఎలాగో ప్రజల సమస్యల పైన స్పందించే చిత్తశుద్ధి లేదు కనీసం ఎమ్మెల్యే కైనా ఉంటుందో లేదో వేచి చూద్దాం.

# తిరుపతి పుట్టిన రోజు వేడుకను టీటీడీ క్యాలెండర్‌లో భాగం చేస్తాం

- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి - తిరుపతి అభివృద్ధికి టీటీడీ సంపూర్ణ సహకారం
- టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి - గోవింద నామ స్మరణలతో పులకించిన తిరునగరి







**తిరుపతి ,** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను తలపించేలా మన తిరుపతి 894వ ఆవిర్భావ వేడుకలను టీటీడీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయ ప్రాంగణంలో శనివారం ఉదయం ఛైర్మన్ ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, జగద్గురువు శ్రీశ్రీశ్రీ రామానుజాచార్యులు తన అమృత హస్తాలతో 24.02.1130 న శంకుస్థాపన చేశారన్నారు. చిదంబరం నుంచి తీసుకొచ్చిన గోవిందరాజస్వామి ప్రతిమను ప్రతిష్టించడంతోపాటు, ఈ ప్రాంతానికి గోవిందరాజపురంగా నామకరణ చేయగా, నేడు తిరుపతిగా భాసిల్లుతున్నదన్నారు. 140 కోట్ల మంది హిందువులు పూజించే దేవుడైన శ్రీవెంకటేశ్వర స్వామి పాదాల చెంత నివాసం ఏర్పరచుకుని, జీవనం సాగించడం మనందరి జన్మజన్మల పుణ్యఫలమని చెప్పారు. ప్రతిరోజు అర్చకులు గోవిందరాజస్వామి ఆలయంలో జరిగే మంత్రపుష్పంలో తిరుపతి ఆవిర్భావం గురించి చదువుతున్నారన్నారు. గోవింద రాజస్వామి ఆలయ గోపురం మీద కూడా మొట్టమొదటి శాసనంలో తిరుపతి ఆవిర్భావం గురించిచారిత్రక ఆధారాలు ఉన్నాయని ఛైర్మన్ వివరించారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన సంస్కృతి కలిగిన మెసెపొటోమియా, ఈజిప్ట్ లలోని నిప్పర్, లష్కర్ వంటి మహానగరాలు కాలగర్భంలో కలిసిపోయాయని, ఏథెన్స్, రోమ్, మాయన్ వంటి సంస్కృతులు ఎప్పుడు పుట్టాయో ఎవరికీ తెలియదన్నారు. కానీ తిరుపతి పుట్టినరోజు వేడుకలు జరపడం భగవత్ సంకల్పమన్నారు. ప్రపంచంలో ఒక్క తిరుపతి నగరానికి మాత్రమే ఆవిర్భావ దినం ఉందిని చెప్పారు. ఇక నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 24న సాంప్రదాయంగా, ఆచారంగా తిరుపతి పుట్టిన రోజు వేడుకను టీటీడీ క్యాలెండర్ లో భాగం చేస్తూ, పాలక మండలిలో తీర్మానించనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. తిరుమల శ్రీవారి ఆశీస్సులతోనే ఈ పండుగను ఇంత అద్భుతంగా నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో వేద పండితుల వేద ఘోష, కళాకారుల అద్భుత విన్యాసాలతో తిరుపతిలో కూడా బ్రహ్మోత్సవాలు జరుగుతాయనేలా మైమరిపించారన్నారు. టీటీడీ యంత్రాంగమంతా కదలివచ్చి మన తిరుపతి పుణ్యక్షేత్ర ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా నభూతో న భవిష్యత్ అనేలా నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి నగరం ప్రపంచానికి ఓ ఆదర్శ నగరం కావాలని ఆకాంక్షించారు. అనంతరం టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ నలుమూలల నుంచి శ్రీవారి దర్శనానికి తిరుపతి మీదుగా తిరుమలకు వెళ్తారన్నారు. కావున భక్తులకు మరింత ఆధ్యాత్మిక ఆనందన్ని కలిగించేందుకు తిరుపతి నగరాన్ని కూడా తిరుమల తరహాలో సుందరంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తిరుపతి అభివృద్ధికి టీటీడీ సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. తిరుపతి అభివృద్ధికి అందరూ సహకరించాలని, అందుకోసమే టీటీడీ పాలక మండలి కృషి చేస్తోందన్నారు. మన తిరుపతి ఆవిర్భావ దినోత్సవాన్ని మూడోసారి నిర్వహించు కుంటున్న తరుణంలో పురప్రజలకు, శ్రీవారి భక్తులకు ఈవో శుభాకాంక్షలు తెలియజేశారు.

# మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



**జగిత్యాల :** మెడికల్ కాలేజీ, వసతి గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల నిర్మాణం, బాలుర, బాలికల వసతి గృహాల భవనముల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సంభందిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.

అవసరమైన ముడిసరుకు తెప్పించాలనీ, సమయానికి నిర్మాణ పనులు పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఆర్డీఓ శ్రీనివాస రావు, మునిసిపల్ కమిషనర్ అనీల్ బాబు,కళాశాల ప్రిన్సిపాల్, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.



## మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల వితరణ



మంథని( ప్రశ్న న్యూస్,) మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కల్వచర్ల గ్రామం గోకుల్ నగర్ లోని నిరుపేద కుటుంబానికి జి వి ఆర్ సేన సభ్యుల అధ్వర్యంలో బియ్యం 3000 రూపాల నిత్యవసర వస్తువులు కుటుంబానికి గంట వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేకల మారుతి యాదవ్, అనవెన కుమార్,శీలం రాజు కుమార్,శీలం మల్లేష్, రంగు తిరుపతి,శ్రావణ్,అశం తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

## దుబ్బాక గ్రామంలో నల్లగుట్ట నరసింహస్వామి జాతర ఉత్సవాలు



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో నల్లగుట్ట నరసింహస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన దుబ్బాక వాసులు దుబ్బాక నల్లగుట్ట నరసింహస్వామి జాతర కొరకు గత పది రోజులుగా కష్టపడి ఉత్సవాలకు ఏర్పాట్లు చేసిన గ్రామ



నల్లగుట్ట స్వామి జాతర కమిటీ అధ్యక్షులు కూర గంగాధర్, కొట్టాల నరేష్ గౌడ్, బూర్ల గోపి తదితరులు పాల్గొన్నారు. జాతర కొరకు ఏర్పాట్లు దుబ్బాక ఆలయ కమిటీ సభ్యులు దైవ కార్యములో నిమగ్నమై ఉన్నరు ఎన్ని పనులున్నా నల్లగుట్ట నరసింహస్వామి జాతర లో పాల్గొనడానికి నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులాచారి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతు నరసింహ స్వామిని దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను నరసింహ స్వామి చూపు అందరి మీద చల్లగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అందరూ బాగుండాలి అందులో మేముండాలి అని అన్నారు ఇప్పటికే బోరుబావిలో గ్రౌండ్ వాటర్ తగ్గి పొలాలు ఎండి పోతున్నాయి కాలేశ్వరం లేకపోయే మూడించిన పైప్లైన్ రాకపోయే అందుకే ఇంత దారుణమైన వాతావరణ వస్తుందని అనుకోలేదు వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ మార్గాలను నిర్వహించి రైతులను ఆదుకోవాలనీ ఆ స్వామిని కోరుకున్నారు. భక్తులు వందల వేల సంఖ్యలో వస్తున్నారు వారికి తగిన ఏర్పాట్లు కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు స్పందిస్తూ సమస్యలను తలెత్తకుండా సౌకర్యాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా కొందరు భక్తులు మెట్లపై ప్రతి మెట్టు మెట్టుకు కొబ్బరికాయలు కొడుతూ మా కుటుంబాన్ని చల్లగా చూడాలి వేడుకుంటూ ఆయన దర్శనానికి వెళ్తున్నారు. కమిటీ వారు భక్తుల సౌకర్యార్థం నీటిని అక్కడక్కడ నల్లల ద్వారా అందించే ఏర్పాటు చేశారు ఇంకా బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కుళాచారిని ఒక రోడ్డు వేయించాలని కోరగా అక్కడే ఉండి తాను ఎస్టిమేషన్ అంటే లెక్కలు ఎంత ఖర్చుఅవుతున్దో ఆ రోడ్డు వేయడానికి అంచనాలు వేయించి చేపిస్తానని వారికి మాట ఇచ్చారు కమిటీ సభ్యులు వచ్చిన దినేష్ కులాచారిని ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ గెలుపు తో దేశ ప్రగతి లో భాగస్వామ్యం అవుదాం

**జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



మంథని( ప్రశ్న న్యూస్ ) బీజేపీ రాష్ట్ర పార్టీ మరోసారి కేంద్రం లో మోదీ ప్రభుత్వం లక్ష్యంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్ర. మంథని నియోజకవర్గం గుంజపడుగు గ్రామం నుండి మంథని అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అతిధులుగా విచ్చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ కి బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి స్వాగతం పలికారు అనంతరం మంథని అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన రోడ్ షో లు నాయకులు మాట్లాడుతూ.మన దేశం మరింత అభివృద్ధి చెందాలంటే, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే, మరోసారి బీజేపీ ప్రభుత్వం రావాలని, ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి ప్రధాని గా



ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు, గల్లీ లో ఏ ప్రభుత్వం ఉన్న ఢిల్లీ లో మాత్రం బీజేపీ ప్రభుత్వం ఉండాలని ప్రతి ఒకరు కోరుకుంటున్నారు, సాధ్యం కాని హామీలు, జుట మాటలతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఆరు నెలలు కాకముందే తీవ్ర వెతిరేకత ఉందని, బి ఆర్ స్ పార్టీ కి తెలంగాణ ఇకా ఏ మాత్రం ఆదరణ లేదని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 370 స్థానలతో సంచలన విజయం సాధిస్తుందని, అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్, యాత్ర సహ ఇంచార్జ్ రావుల రాంనాథ్ ,మాజీ ఎమ్మెల్యే లు చంద్రుపట్ల రాం రెడ్డి , బోడిగే శోభ రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

## హాల్ టికెట్లు ఇవ్వని కళాశాలలపై
# చర్యలు తీసుకోవాలి

**– యుఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు మహమ్మద్ సుజాయిత్ అలీ**

**కోరుట్ల :** ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని వేధింపులకు గురి చేస్తున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని యుఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు మహమ్మద్ సుజాయిత్ అలీ డిమాండ్ చేశారు.. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలో ఒక్కొక్క విధంగా విద్యార్థుల నుండి అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు అని అన్నారు ఇంటర్మీడియట్ కళాశాలలో ల్యాబ్, కాలేజ్ డే, అంటూ బలవంతంగా విద్యార్థుల నుండి డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు పరీక్ష దగ్గర పడుతూడంతో ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు ఇబ్బందులు గురిచేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు కోరారు..

## 2008-డీఎస్సీ అభ్యర్థులకు త్వరలో ఉద్యోగాలు?!

**హైదరాబాద్ :** 2008–డీఎస్సీ అభ్యర్థులకు త్వరలో ఉ ద్యోగాలు ఇచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. ఈ అంశంపై పాఠశాల విద్యాశాఖ ఇ చ్చిన నివేదికపై ప్రభుత్వం పచ్చజెండా ఊపితే.. 1,200 మందికి ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉన్నాయి. రెగ్యులర్ ఉద్యోగాలిస్తారా? లేక మినిమం టైంస్కేల్ వర్తింపజేసి, కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలిస్తారా? అన్నది స్పష్టత రావాల్సి ఉన్నది. ఇది తేలిన తర్వాతే డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి.ట్రిబ్యునల్ తీర్పుతో...2008 డిసెంబర్ 6న ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం 35 వేల పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఎస్జీటీ పోస్టులను కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని, వీటికి బీఈడీ, డీఈడీ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నది. సుమారు 50 రోజుల తర్వాత ఎస్జీటీ పోస్టుల్లో 30 శాతం డీఈడీ అభ్యర్థులకు కేటాయిస్తూ 2009 జనవరి 29న జీవో–28ని తీసుకొచ్చింది. దీంతో బీఈడీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లగా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం నియమించిన క్యాబినెట్ సబ్‌కమిటీ సైతం కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని సూచించింది. దీంతో నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం 2010 జూన్ 21న జీవో–27ను విడుదల చేసింది. దీని ప్రకారం అధికారులు నియామక కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించారు. జిల్లాల వారీగా కామన్ మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారులు ప్రకటించారు. 2009 జూన్ 27న కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా మొదలైంది. డీఈడీ అభ్యర్థులు పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. జూన్ 28న కౌన్సిలింగ్‌పై స్టే విధించింది. జీవో–28 ప్రకారం 30 శాతం కోటా కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. ఆ తర్వాత 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కొత్త మెరిట్ జాబితా విడుదల చేసి 2010లో ఉద్యోగాలు ఇచ్చారు. దీంతో మెరిట్ సాధించినా ఉద్యోగం రాక ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 3,500 మంది బీఈడీ అభ్యర్థుల కలలు కుప్పకూలాయి. ఇందులో తెలంగాణ అభ్యర్థులు 1,200 మంది వరకు ఉన్నారు. కోర్టు తీర్పుతో ముందడుగు బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా 2013 జూలై 15న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయినా పలు కారణాలతో వీరికి ఉద్యోగాలివ్వలేదు. ఆ తర్వాత 2017 ఫిబ్రవరి 8న రాష్ట్ర హైకోర్టులో జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని బెంచ్, 2022 సెప్టెంబర్ 27న హైకోర్టు ధర్మాసనం బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పులు ఇచ్చాయి. పిటిషనర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించాయి.

ఏపీలో దాదాపు రెండున్నరేండ్ల కింద డీఎస్సీ–2008 బాధితులకు కాంట్రాక్ట్ పద్ధతిలో అక్కడి ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఒకే నోటిఫికేషన్‌లో బాధితులు ఒక రాష్ట్రంలో ఉద్యోగాల్లో ఉండటం, ఒక రాష్ట్రంలో న్యాయం కోసం ఎదురుచూడటం సరికాదని ఈ నెల 8న రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యానించింది. డీఎస్సీ–2008 బాధితుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం ఖాళీల్లో వారిని భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ పద్ధతిలో అయినా ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది.

# గ్రూప్ 2 పరీక్షలకు పటిష్ట బందోబస్తు

**గుంటూరు** గుంటూరు జిల్లాలో ఆదివారం జరిగే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 వ్రాత పరీక్ష కు జిల్లాలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, అదే విధంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గుంటూరు జిల్లా వ్యాప్తంగా 56 సెంటర్ ల లో సుమారు 28209 మంది పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి పరీక్ష రాస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం 10 గంటల 15 నిమిషాల వరకు మాత్రమే అనుమతిస్తారు. తరువాత రని ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్లోకి పంపియ్యమని అన్నారు. అదేవిధంగా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు సంబంధించి అనుమతి లేదని అయన తెలిపారుగుంటూరు జిల్లా లో ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో జరిగే గ్రూప్ 2, టెస్ట్ పరీక్ష కు జిల్లా వ్యాప్తంగా సుమారు 240 మంది పోలీసు అధికారులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

# వాలంటీర్లను దొంగలుగా చిత్రీకరిస్తున్న పవన్, చంద్రబాబు..

**– మంత్రి విశ్వరూపం హాట్ కామెంట్స్**

**అమలాపురం** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పురపాలక పరిధిలోని వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో మంత్రి పినిపే విశ్వరూప్ పాల్గొన్నారు. వాలంటీర్లు చేస్తున్న సేవ చాలా అద్భుతమైనదని అయన కొనియాడారు. ప్రభుత్వం ఇచ్చే కోట్లాది రూపాయలు వాలంటీర్ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందిస్తున్నారు. ఎంతో సేవ చేస్తున్న వాలంటీర్లను దొంగలుగా పవన్ కళ్యాణ్ ,చంద్రబాబు నాయుడు చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు.ఎలాంటి తప్పులు లేకుండా చిత్తశుద్ధితో చేస్తున్న వాలంటీర్లకు చేతులు జోడించి నమస్కరిస్తున్నానని అన్నారు.

# జాతరలో మద్యానికి రెక్కలు

**వరంగల్ :** మేడారం జాతరలో మద్యం ధరలు చుక్కలను అంటుతున్నాయి. సాధారణంగా వైన్స్ షాపుల్లో లభించే ధరలకు రూ.100 నుంచి రూ.150 వరకు అదనంగా వసూలు చేస్తుండటంతో ఓ పెగ్గు వేయాలన్నా.. బీర్ కొట్టాలన్నా మద్యం ప్రియులు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది.వాస్తవానికి మేడారంలో లిక్కర్ అమ్మడానికి వైన్స్ కు టెండర్లు నిర్వహించినప్పటికీ మద్యం దందా బాగా నడుస్తుండటంతో ప్రతి చిన్నచిన్న షాపులో కూడా లిక్కర్ బాటిల్స్ దర్శనమిస్తున్నాయి. ఎమ్మార్పీ రేట్లకు విక్రయించాలనే రూల్ ఉన్నా.. దుకాణదారులు ఇష్టమొచ్చిన రేటుకు అమ్ముతున్నారు. మేడారంలో రేట్ల గురించి తెలుసుకున్న భక్తులు, అక్కడికి వెళ్లేటప్పుడే ఓ నాలుగైదు సీసాలు పట్టుకెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారు.మేడారం మహా జాతరలో లిక్కర్ బిజినెస్ దుకాణదారులకు కాసుల వర్షం కురిపిస్తుంటే.. కొనుగోలుదారుల జేబుకు మాత్రం చిల్లులు పడుతున్నాయి. బ్రాండ్ తో సంబంధం లేకుండా ప్రతి బాటిల్కు తక్కువలో తక్కువ రూ.వంద అయినా అదనంగా వసూలు చేస్తున్నారు.బయట సాధారణ వైన్స్ షాపుల్లో కింగ్ ఫిషర్ లైట్ బీరక రూ.150 ఉండగా.. మేడారం జాతరలో మాత్రం ఒక్క లైట్ బీర్ రూ.250 నుంచి రూ.270 వరకు అమ్ముతున్నారు. ఇక స్ట్రాంగ్ బీర్ ఎంఆర్పీ రేటు రూ.160 ఉంటే.. జాతరలో రూ.260 నుంచి 280 వరకు తీసుకుంటున్నారు. లైట్ బీర్లకు డిమాండ్ ఎక్కువగా ఉంటుండటంతో అవసరాన్ని బట్టి రేట్లు పెంచి అమ్ముతున్నారు.ఇదిలాఉంటే సాధారణంగా పేద, మధ్య తరగతి జనాలు ఎక్కువగా తీసుకునే రూ.190, రూ.200 విలువైన క్వార్టర్ సీసాలు అక్కడ డబుల్ రేట్ పలుకుతున్నాయి. మేడారంలో ఒక్కో క్వార్టర్ బాటిల్ రూ.330 నుంచి రూ.450 వరకు అమ్ముతున్నారు. ఒక వేళ అక్కడ ఫుల్ బాటిల్ కొనుగోలు చేయాలంటే మాత్రం అదనంగా రూ.350 నుంచి రూ.450 అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందిమేడారం మహాజాతర నేపథ్యంలో టెండర్లు నిర్వహించి అక్కడ 22 వైన్స్ షాపులు ఏర్పాటు చేశారు. అఫీషియల్ గా వీటికి మాత్రమే అనుమతి ఉండగా.. అనధికారికంగా వందల షాపుల్లో లిక్కర్ సేల్స్ జరుగుతున్నాయి.

వందల సంఖ్యలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేయగా.. మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయిజాతరలో కూల్ డ్రింక్స్, పాల ప్యాకెట్లు, కిరాణ షాప్ ఏర్పాటుకు పర్మిషన్ తీసుకున్న కొంతమంది అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నడిపిస్తున్నారు. దుకాణం ముందు భాగంలో కూల్ డ్రింక్స్, కిరాణ సామాన్ పెట్టి, వెనుక వైపు లిక్కర్ సేల్స్ జరుపుతున్నారు. దీంతో మేడారం మహాజాతరలో ఏ షాప్ లో చూసినా లిక్కర్ బాటిల్సే కనిపిస్తున్నాయి.మేడారం జాతరలో అన్ అఫీషియల్ గా నడిచే కొన్ని బెల్ట్ షాపుల్లో కల్తీ మద్యం అమ్ముతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది తాము ఏర్పాటు చేసుకున్న దుకాణాల్లోనే క్వార్టర్ హాఫ్ సీసాల్లో నీళ్లు నింపడమో.. లేదా తమకు తోచిన పద్ధతుల్లో కల్తీ చేస్తున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారు.


# టీడీపీ-జనసేన ఫస్ట్ లిస్ట్..

**– 14 మంది మహిళలకు టికెట్లు**

**విజయవాడ** టీడీపీ–జనసేన కూటమి తొలిజాబితాలో 14మంది మహిళలకు చోటుదక్కింది. పెనుకొండ– సవిత, రాప్తాడు– పరిటాల సునీత, సింగనమల(ఎస్సీ)– బండారు శ్రావణి, పాణ్యం– గౌరు చరితారెడ్డి, ఆళ్లగడ్డ– భూమా అఖిలప్రియ, కడప– మాధవిరెడ్డి, సూళ్లూరుపేట(ఎస్సీ)– విజయశ్రీ, నందిగామ(ఎస్సీ)– తంగిరాల సౌమ్య, తుని– యనమల దివ్య, పాయకరావుపేట(ఎస్సీ)– వంగలపూడి అనిత, సాలూరు(ఎస్టీ)– గుమ్మడి సంధ్యారాణి, విజయనగరం–అదితి గజపతిరాజు, అరకు–జగదీశ్వరీ, నెల్లిమర్ల–లోకం మాధవి(జనసేన)లకు టికెట్లు కేటాయించారు.

# బడేటి చంటికి టికెట్

## సంబరాల్లో టీడీపీశ్రేణులు



**ఏలూరు** ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గ టి డి పి అభ్యర్థిగా బడేటి చంటి పేరు ను పొత్తులలో భాగం గా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు శనివారం ప్రకటించారు.ఏలూరు టి డి పి కి కేటాయించడం ఎం ఎల్ ఏ అభ్యర్థిగా చంటి పేరు ప్రకటించగానే ఏలూరు టి డి పి వర్గాలు సంబరాలు జరుపుకున్నాయి.టి డి పి నాయకులు ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు.కొన్నాళ్లుగా ఏలూరు అసెంబ్లీ స్థానం టి డి పి కా జనసేనకా అనే ఉత్కంఠత నగర ప్రజల నరాలను తెంపింది. శనివారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్.టి డి పి అధినేత చంద్రబాబు నాయుడు గత రెండురోజులుగా సమాలోచనలు చేసి ఏలూరు అభ్యర్థి నిర్ణయం పై ఇరువురు అధినేతలు సంయుక్త నిర్ణయం తీసుకుని చివరకు బడేటి చంటి పేరు ను ప్రకటించారు.ఏలూరు సీటు పై ఎన్నో ఆశలు పెంచుకున్న జనసేన నాయకులకు ఇరువురు అధినేతలు కలిసి తీసుకున్న నిర్ణయం నూరుత్సా హాన్ని మిగిల్చింది. జనసేన.టి డి పి లు ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఏలూరు అసెంబ్లీ సీటు టి డి పి నుండి బడేటి కిచ్చినా.లేదా జనసేన నుండి రెడ్డి అప్పలనాయుడు కిచ్చినా ఉమ్మడి అభ్యర్థి ని గెలిపించుకోవడానికి ఏలూరు అసెంబ్లీ జనసేన టి డి పి ముఖ్య నేతలు ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఎన్నికల కసరత్తు కు పదును పెట్టె ప్రయత్నంలో నిమగ్నమయ్యారు

# ప్రమాదకరంగా కైకలూరు మురికి కాలువ వంతెన



**ఏలూరు** మృత్యు కౌగిలిలా కైకలూరు దగ్గర మురికి కాలువ వంతెన ప్రమాద కారం గా మారింది.కైకలూరు నుండి ఏలూరు వెళ్లే దారిలో కాకతీయ నగర్ సమీపం లో మురికి కాలువ వంతెన పరిస్థితి ఇది .సంబంధిత అధికారులు ఏదైనా జరగరాని ప్రమాదం జరగక ముందే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు

## తెలంగాణ ప్రణాళిక సంఘం
# ఉపాధ్యాక్షుడిగా జి.చిన్నారెడ్డి



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడిగా మాజీ మంత్రి జి చిన్నారెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడిగా నియాకమైన చిన్నారెడ్డి కేబినెట్ హోదాను కలిగి ఉండనున్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం నుంచి చిన్నారెడ్డి పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కానీ అంతలోనే చిన్నారెడ్డి పేరును తొలగిస్తూ మేఘా రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. మేఘా రెడ్డి.. నిరంజన్ రెడ్డిపై భారీ మెజార్టీతో గెలుపొందారు.జి చిన్నారెడ్డి వనపర్తి నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985లో యువజన కాంగ్రెస్ నేతగా ఉన్న చిన్నారెడ్డి.. వనపర్తి నియోజకవర్గంలో పోటీ చేసి టీడీపీ అభ్యర్థి బాలకృష్ణయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. 1989లో మళ్లీ పోటీ చేసి బాలకృష్ణయ్యపై విజయం సాధించి, తొలిసారి శాసనసభలో అడుగుపెట్టారు చిన్నారెడ్డి. 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి రావుల చంద్రశేఖర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 1999 ఎన్నికల్లో రావుల చంద్రశేఖర్ రెడ్డిపై చిన్నారెడ్డి 3,500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2004 ఎన్నికల్లోనూ గెలుపొందారు. వైఎస్సార్ కేబినెట్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేశారు. 2009 ఎన్నికల్లో రావుల చేతిలో ఓటమి పాలయ్యారు చిన్నారెడ్డి. 2014 ఎన్నికల్లో చిన్నారెడ్డి గెలుపొందారు. మొత్తంగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు చిన్నారెడ్డి. 2018 ఎన్నికల్లో నిరంజన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 2021లో జరిగిన హైదరాబాద్ ? రంగారెడ్డి ? మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవి చూశారు.

## శ్రీ మద్దిలేటయ్య క్షేత్రంఆదాయం రూ.4.91 లక్షలు



**బేతంచెర్ల** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి క్షేత్రం శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.
తెల్లవారుజామున స్వామిఅమ్మవారికి ఆలయ వేదపండితులు ముఖ్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేకువ జామున అభిషేకాలు, గండా దీపాలు ,పుట్టు వెంట్రుకలు మొక్కులు చెల్లించుకున్నారు. రూముల బాడుగలు,సేవ టికెట్లు,లడ్డు ప్రసాదాలు, లీజుల వసూళ్లు, మొదలగు వాటి ద్వారా రూ.4,91,057 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈ ఓ ఎం.రామాంజనేయులు, ఆలయ చైర్మెన్ బి.సీత రామచంద్రుడు తెలిపారు.కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణము శాంతకుమారి కాలానికి చెందిన కీర్తిశేషులు చింత మద్దిలేటి భార్య చింత కృష్ణవేణి 1.149 కేజీల బరువు గల నాలుగు వస్తువులు వెండి దీపపు సమ్మెలు,వెండి గిన్నెలు ,అదేవిధంగా నంద్యాల జిల్లా ప్యాపిలి గ్రామానికి చెందిన ఎరుకలి పెద్దమద్దయ్య 256 గ్రాముల వెండి వస్తువులు విరాళం అందజేశారు

# మార్చి 14న ఢిల్లీలో మహాపంచాయిత్

**న్యూఢిల్లీ :** కనీస మద్దతు ధర సహా ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం? ఢిల్లీ శివార్లలో ఆందోళన చేస్తున్న రైతు సంఘాలు తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించాయి. ఫిబ్రవరి 26న అన్ని జాతీయ రహదారులపై ట్రాక్టర్ మార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు. రైతులంతా తమ ట్రాక్టర్లతో జాతీయ రహదారులను దిగ్బంధించాలని పిలుపునిచ్చారు. ఇక మార్చి 14న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో మహాపంచాయత్‌లో చేపట్టనున్నట్లు తెలిపారు.పంబాజ్–హర్యానా సరిహద్దుల్లో ఖనౌరి వద్ద చోటుచేసుకున్న రైతు మరణంపై హర్యానా ముఖ్యమంత్రి, హోం మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రైతు మృతికి సంతాపం ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా శుక్రవారం బ్లాక్ డేగా పాటించాలని రైతులను సంయుక్త కిసాన్ మోర్చా కోరింది. ూఐఓ స్వతంత్రంగా తన ఆందోళనను నిర్వహిస్తోందని రాజేవాల్ పేర్కొన్నారు. పంజాబ్, హర్యానాతోపాటు ఇతర రాష్ట్రాల నుండి ూఐఓ అనుబంధంగా ఉన్న పలువురు నాయకులు ఈ సమావేశంలో పాల్గొని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.హర్యానాలోని పలు ప్రాంతాల్లో రైతు సంఘాల ఆందోళన కొనసాగింది. రైతుల ఆందోళన కారణంగా టిక్రి బోర్డర్ , శంభు బోర్డర్‌లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఉద్యమం విజయం సాధించాలంటే శాంతియుతంగా ఉండాలని రైతులకు పిలుపునిచ్చారు రైతు నేతలు. ఆందోళనను దెబ్బతీసే అంశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఢిల్లీ మార్చ్ శాంతియుతంగానే సాగుతుందని, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. కేంద్రం ఎంఎస్పీపై చట్టం చేస్తే ఆందోళనలు ఉండవన్నారు. రైతులు ఢిల్లీకి మార్చ్ చేపట్టేందుకు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు

# మార్చి 1 నుంచి పరీక్షల కాలం...

**విజయవాడ :** రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈ ఏడాది దాదాపు 16.75 లక్షల మంది హాజరవుతున్నారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులకు సూచించారు. టెట్, డీఎస్సీ పరీక్షలతో కలిపి మొత్తం 20 లక్షల మంది హాజరవుతారని, అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని మంత్రి బొత్స పేర్కొన్నారు. పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయాలని ఆయన సూచించారు.మార్చి 18 నుంచి 30 వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 6,23,092 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరు కానున్నారు. వీరిలో బాలురు 3,17,939, బాలికలు 3,05,153 మంది ఉన్నారు. ఆయా పరీక్ష తేదీల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈసారి సామాన్యశాస్త్రంలో భౌతిక, రసాయన శాస్త్రాలకు పేపర్–1 కింద 50 మార్కులు, జీవశాస్త్రం పేపర్–2 కింద 50 మార్కులు కేటాయించి పరీక్ష నిర్వహించనున్నారు. ఈ రెండు పరీక్షలు ఉదయం 9.30 నుంచి 11.30 వరకు జరుగుతాయి. వీరితో పాటు 1,02,528 మంది సప్లిమెంటరీ విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అన్ని సబ్జెక్టులూ రాసేవారు 1,150 మంది ఉన్నారు. వీరు అన్ని సబ్జెక్టుల పరీక్షలు రాసినా గతంలో వచ్చిన మార్కుల కంటే ఎక్కువ వస్తేనే కొత్త మార్కులను కలుపుతారు. లేదంటే పాత వాటినే పరిగణనలోకి తీసుకుంటారు. వీరికి కూడా రెగ్యులర్‌గా ఉత్తీర్ణులైనట్లు సర్టిఫికెట్ ఇస్తారు. ఫెయిల్ అయిన వారు పాస్ అయితే సప్లిమెంటరీ మెమో ఇస్తారు. ప్రశ్నపత్రాల లీకేజీని అరికట్టేందుకు వాటిపై కోడ్ నంబరుతో పాటు క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. విద్యార్థులు హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సులోఉచితంగా ప్రయాణం చేసే సదుపాయం ఇచ్చారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాల మూల్యాంకనం మార్చి 31 నుంచి ఏప్రిల్ 8 వరకు జరుగుతుందిమార్చి 1 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్మీడియెట్ పరీక్షలు జరగనున్నాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు 10,52,221 మంది విద్యార్థులు ఈ ఏడాది పరీక్షలకు హాజరు కానున్నారు. ఇక సార్వత్రిక విద్యాపీఠం పది, ఇంటర్ పరీక్షలు మార్చి 18 నుంచి 26 వరకు జరుగుతాయి. రోజూ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. 76,572 మంది పదో తరగతికి, 34,635 మంది ఇంటర్మీడియెట్‌కు హాజరు కానున్నారు. ఏపీ టెట్ 2,79,685 మంది రాయనున్నారు.

## శ్రీశైలంలో సాంప్రదాయబద్ధంగా గిరిప్రదక్షిణ,అమ్మవారికి లక్షకుంకుమార్చన

**శ్రీశైలం** నంద్యాల జిల్లా శ్రీశైల మహక్షేత్రంలో సాయంత్రానికి మాఘశుద్ధ పౌర్ణమిని ఘడియలు రావడంతో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారి శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని దేవస్థానం ఘనంగా నిర్వహించింది. ముందుగా శ్రీస్వామి అమ్మవార్ల మహమంగళహారతుల తరువాత స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకీలో ఆశీనులనుజేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తరువాత శ్రీస్వామి అమ్మవార్లను ధర్మప్రచార రథంలో ఊరేగింపుగా గిరిప్రదక్షణ కార్యక్రమాన్ని ఆలయ ఈవో పెద్దిరాజు అర్చకులు ప్రారంభించారు ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమం ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమై గంగాధర మండపము, అంకాళమ్మ ఆలయం, నందిమండపము, గంగాసదనము,బయలు వీరభద్రస్వామి ఆలయం పంచమఠాలు,మల్లమ్మ కన్నీరు పుష్కరిణి వద్దకు చేరుకొని తిరిగి నంది మండపము మీదుగా ఆలయ మహద్వారము చేరుకోవడంతో శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమం ముగిసింది క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు ఈ గిరి ప్రదక్షిణలో వందలాది మంది భక్తులు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

# మేడారంలో ట్రాఫిక్ జాం!

**ములుగు** మేడారం లో భారీ ట్రాఫిక్ జాం ఏర్పడింది.జాతరకు వచ్చిన భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. తాడ్వాయి నుండి మేడారం వరకు గల కీకారణ్యంలో ట్రాఫిక్ ఆగిపోయింది. నీళ్ల లేక పిల్లలు, పెద్దలు నానా యాతన పడ్డారు. జాతరకు ఆరువేల బస్సులు కేటాయించడం, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యంతో ఈ సారి జాతరకు జనాలు పోటెత్తారు. భక్తులను రద్దిని బట్టి క్లియర్ చేయడంలో అధికారులు విఫలం చెందారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్,కేంద్ గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా పర్యటించడంతో భక్తుల దర్శనానికి ఆలస్యమయింది. వారంతా పొద్దుపోయిన తర్వాత మేడారం బయలు దేరారు. భక్తులు తిరుగు ప్రయాణంలో ఉండాల్సిన భక్తులు కుడా పెద్ద సంఖ్యలో వుండడంతో ట్రాఫిక్ జాం అయిందని తెలుస్తున్నది. 2012 సంవత్సరంలో 18 గంటలు ట్రాఫిక్ జాం అయి భక్తులు అరిగోస పడ్డారు. గతంలో సింగిల్ రోడ్డు,న్యారో కాల్వర్టులు ఉన్న కారణంగా ట్రాఫిక్ జాం అయింది.కానీ ఇప్పుడు డబుల్ రోడ్డులో నిర్మించినా గంటల తరబడి ట్రాఫిక్ జాం కావడం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి.

# పాతబస్తీ ఎందుకు అభివృద్ధి కావడం లేదు ?

**హైదరాబాద్** పాతబస్తీ ఎందుకు అభివృద్ధి కావడం లేదని నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ ప్రశ్నించారు. పాతబస్తీలో ని ఎంఐఎం ప్రజాప్రతినిధులు రాష్ట్ర .గ్రేటర్ బడ్జెట్ కేటాయింపులలో తీవ్ర అన్యాయం జరిగినా నిలదీయక పోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పథకాలన్నీపాతబస్తీకి ఎందుకు చేరడం లేదని నిలదీశారు.

ప్రభుత్వం చొరవ తీసుకొని పాతబస్తిని అభివృద్ధి చేస్తే ఎంతోమందికి ఉపాధి కలుగుతుందని తెలుస్తుంది. పాత నగరం రోడ్లు, డ్రైనేజీ పరిసరాల అభివృద్ధి మూసి శుభ్రపరచడం, మురికివాడల ప్రజలకు ఆర్థికంగా అభివృద్ధి పడేలా తోడ్పాటు కల్పించేలా కృషి చేయాలన్నారు. పాతబస్తీ అభివృద్ధితో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు గైడ్స్, హోటల్స్, రవాణా, వివిధ వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని, ఎంతో మంది యువకులకు, ఉపాధి కలుగుతుందని వివరించారు. పాతబస్తీ అభివృద్ధిని మెరుగుపరిచి పాతబస్తీ చారిత్రకతను చాటి చెప్పాలన్నారు.పాత బస్తీ అభివృద్ధిలో నిర్లక్ష్యం తగదని పాతబస్తీలో ఉన్నటువంటి అపోహలు, అపార్థాలు తొలగించి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు.

# కన్నుల పండుగగా తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం

**జగ్గయ్యపేట** పెనుగంచిప్రోలు తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి కన్నుల పండుగగా సాగింది. అమ్మవారి ఆలయం పక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై తిరుపతమ్మ, గోపయ్య స్వాముల ఉత్సవ విగ్రహాలను ఉంచి వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ అమ్మవారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

నందిగామ ఎసిపి రవికిరణ్ దంపతులు హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే ఉదయభాను దంపతులు, ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు, ఈవో రమేష్ నాయుడు, అమ్మవారి వంశీయులైన కొల్ల రగు రామయ్య, దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి పీటలపై కూర్చున్నారు. కళ్యాణం వీక్షించేందుకు వేలాదిమంది తరలివచ్చారు. నందిగామ ఎసిపి రవికిరణ్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వారసుల కోసం కాంగ్రెస్ సీనియర్ల కసరత్తు

ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. తన భార్య నిర్మల కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రయత్నిస్తున్నారు. భార్యకు కాదంటే, తన కూతురుకు ఇవ్వాలని అధిష్టానానికి మొరపెట్టుకుంటున్నారు.

### ఢిల్లీ స్థాయిలో గట్టి ప్రయత్నాలు

పెద్దపల్లి పార్లమెంటు నుంచి తన కుమారుడు గడ్డం వంశీకి టికెట్టు ఇప్పించుకునేందుకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్ బీఫామ్ పొందారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆయన కుమారుడికి టికెట్ ఆశిస్తున్నారు. భువనగిరి నుంచి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భార్యకు ఎంపీ టికెట్ లేదా తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. చెవెళ్ల పార్లమెంటు నుంచి పట్నం మహేందర్‌రెడ్డి భార్య రంగారెడ్డి జెడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డికి టికెట్ ఇప్పించుకునేందుకు ఆమెను పార్టీలో చేర్పించారు. కాంగ్రెస్ పార్టీలో వారసులకు టికెట్లు అన్న చర్చపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కార్యకర్తల అండతో రాజకీయంగా ఎదిగిన సీనియర్ నేతల తీరుపట్ల అసంతృప్తి వ్యక్తమవుతున్నది. పోస్టర్లు వేయడానికి, జనసమీకరణ చేయడానికి, ప్రతి విషయంలో అండగా ఉన్న తమను కాదని వారసుల కోసం పాకులాడటం సరైందికాదని చెబుతున్నారు. కార్యకర్తలను కాదని తమ కుటుంబ ప్యాకేజీ కోసం తాపత్రాయ పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### పార్టీలో కింది స్థాయి నుంచి కష్టపడిన వారికి సీట్లివ్వాలని సూచనలు

కాంగ్రెస్ పార్టీకి వారసుల పార్టీ అనే ముద్ర ఉంది. దీన్ని చెరుపుకుని కొత్త నాయకత్వాన్ని పెంచుకుంటేనే.. భవిష్యత్ లో నాయకత్వానికి ఢోకా లేకుండా ఉంటుంది. కానీ సీనియర్ నేతలు పార్టీ అంటే తమ ఆస్తి అన్నట్లుగా వ్యవహరిస్తూండటం పార్టీ నేతల ఎదుగుదల కోసం కృషిచేసిన వారికి పదవులు కావాలని మాత్రం అడగకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్ వారసులకు ఇచ్చిన ప్రాధాన్యతను తప్పుపట్టిన కాంగ్రెస్ అదే దారిలో నడుస్తుందన్న నిందలు ఈ కారణంగానే ఎదుర్కోవాల్సివస్తోంది. అందుకే పార్టీ కోసం కష్టపడి పని చేసిన యువనేతలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరేవారు ఎక్కువగా ఉన్నారు. ఈ సీట్ల పంచాయతీని తేల్చడం కాంగ్రెస్ హైకమాండ్‌కు అంత తేలిక కాదన్న అభిప్రాయం వినిపిస్తోంది.


# ఒకేసారి 100 మంది అభ్యర్థుల ప్రకటన

గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. బీజేపీ కూటమి 400 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమాగా చెబుతున్నారు ప్రధాని మోదీ. అందుకే మొదటి జాబితాపై ఎక్కువగా ఫోకస్ చేసింది. అయితే ఈ జాబితాని ప్రధాని నరేంద్ర మోదీ పరిశీలిస్తున్నట్టు సమాచారం. ప్రధాని మోదీ వారణాసి నుంచి ఎంపీగా ఉన్నారు. ఇదే నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎంపీగా గెలిచారు. 2014లో 3.37 లక్షల మెజార్టీతో గెలుపొందారు. ఆ తరవాత 2019లో 4.8 లక్షల భారీ మెజార్టీతో విజయం సాధించారు నరేంద్ర మోదీ. ఇక అమిత్ షా 2019 లోక్‌సభ ఎన్నికల్లో గాంధీనగర్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. అంతకు ముందు వరకూ బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వాణీ అదే నియోజవర్గం నుంచి పోటీ చేశారు. గత వారమే బీజేపీ జాతీయ స్థాయి సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 రోజులు ఎంతో కీలకం అని, 370 చోట్ల గెలిచేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ జాతీయ సమావేశాల్లో మోదీ కీలక ప్రసంగం చేశారు. లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నందున అందరూ ఉత్సాహంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మాట్లాడాలని సూచించారు. 400 స్థానాల్లో గెలవడమే లక్ష్యంగా పెట్టుకోవాలని స్పష్టం చేశారు. బీజేపీ మరోసారి భారీ మెజార్టీతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లలో అవినీతి మరక లేకుండా పరిపాలించామని గుర్తు చేశారు. తనకు రాజకీయాలు ముఖ్యం కాదని, దేశమే ముఖ్యమని వెల్లడించారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ఆ పార్టీలవి అబద్ధపు వాగ్దానాలు అని మండి పడ్డారు. వికాస్ భారత్ అనే హామీని తమ ప్రభుత్వం తప్ప మరెవరూ ఇవ్వలేదని అన్నారు. 500 ఏళ్ల కలని నెరవేరుస్తూ అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించామని తేల్చి చెప్పారు. బీజేపీ కార్యకర్తలంతా దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. 18 ఏళ్లు నిండిన వారు ఈసారి 18వ లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత ఏడాదిన్నరగా సైలెంట్‌గా పని చేసుకుంటూ పోతున్నామని వెల్లడించారు ప్రధాని మోదీ. ఇంకా చేయాల్సింది చాలా ఉందని, ఎన్నికల కోసం అబద్ధాలు చెప్పం అని స్పష్టం చేశారు. వికసిత్ భారత్‌కి తనదే గ్యారెంటీ అని తేల్చి చెప్పారు.

# వీఐపీల డ్రైవర్లకు ప్రత్యేక పరీక్షలు

దిగ్భ్రాంతికి గురు చేసింది. అందులోనూ తన తండ్రి సాయన్న మరణించిన సరిగ్గా ఏడాదికే ఆమె కూడా ప్రాణాలు వదలటం మరింత కలిచివేసే అంశం. అయితే ఈ ప్రమాదానికి కారణం డ్రైవర్ నిర్లక్షంగా కారు నడపటం, అతివేగమేనని పోలీసులు నిర్ధారించారు. కాగా లాస్య నందిత ఎమ్మెల్యే అయిన తర్వాత ఇది రెండో కారు ప్రమాదం. అయితే జరిగిన ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ఆకాశే మొన్న నల్గొండ సభ నుంచి వస్తున్న సమయంలోనూ కారు నడిపించాడు. ఆ రోజు కూడా ఓ వాహనాన్ని తప్పించబోయి యాక్సిడెంట్ చేశాడు. ఈ ప్రమాదంలోనూ ఓ వ్యక్తి మరణించినట్లు సమాచారం. అయితే వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. లాస్య నందిత మృతిపై స్పందిస్తూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మంత్రి. ఈ క్రమంలోనే వీఐపీల దగ్గర ఉన్న డ్రైవర్లకు ఫిట్‌నెస్ పరీక్ష నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత అని ఆయన చెప్పుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటు ప్రజాప్రతినిధుల దగ్గర ప్రస్తుతం డ్రైవర్లుగా పని చేస్తున్న వారికి ఫిట్ నెస్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే మహాలక్ష్మి పథకం కింద కండక్టర్లు అవసరసరంగా టికెట్లు కొడితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో రెగ్యులర్‌గా 44 లక్షల ప్రయాణాలు జరిగితే ఇప్పుడు 55 లక్షల మందికి పైగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. ఇక ఆటో డ్రైవర్లకు రూ. 12 వేల హామీ ఇచ్చామని గుర్తు చేసిన పొన్నం దాన్ని కచ్చితంగా నెరవేరుస్తామన్నారు మంత్రి.మరోవైపు కుల గణనపై అధికారులకు శిక్షణ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీహార్‌లో 2.5 లక్షల మంది అధికారులను కేటాయించి ఒకొక్కరికి 150 ఇల్లులు అప్పజెప్పారని పేర్కొన్నారు. ఇక్కడ కూడా ఇళ్లను బట్టి అధికారులను నియమిస్తామన్నారు. నోడల్ ఆఫీసర్‌గా బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉంటుందన్నారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ నోటీసులు రావటంపై కూడా మంత్రి స్పందించారు. కవితకు నోటీసులు వాయిదా పద్దతిలో వస్తున్నాయని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయని అందుకే మళ్లీ కొత్త డ్రామాకు తెరలేపారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# సెల్లార్ నిర్మాణాలపై అనుమతి తీసుకోవాలి



హైదరాబాద్ (ప్రజా ప్రశ్న న్యూస్) :అపార్ట్‌మెంట్‌లోని బేస్‌మెంట్‌లో 2012 భవన నిబంధనల ప్రకారంవాచ్‌మెన్ గదితోపాటు రెండు మరుగుదొడ్లు నిర్మించుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వీటి నిర్మాణం చేపట్టవచ్చని, అయితే ముందస్తు అనుమతి తప్పనిసరి అని తేల్చింది. హైదరాబాద్‌లోని మోహన్ నగర్‌లోని సీటీఓ కాలనీలోని అన్నపూర్ణ అపార్ట్‌మెంట్ బిల్డర్ కె.రమేష్ సెల్లార్‌లో వాచ్‌మెన్ గది నిర్మాణంపై ఈ నెల 7న జీహెచ్ఎంసీ జారీ చేసిన షోకాజ్ నోటీసును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ అంశంపై జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. 500 చదరపు గజాల విస్తీర్ణంలో 15 ప్లాట్లు ఉన్నాయని, భద్రత కోసం సెల్లార్‌లో వాచ్‌మెన్ గదిని నిర్మించామని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. దీన్ని కూల్చివేయాలని జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు జారీ చేశారు. భవన నిబంధనల ప్రకారం వాచ్‌మెన్ గది నిర్మాణాన్ని చేపట్టవచ్చు. కేవలం షోకాజ్ నోటీసు మాత్రమే ఇచ్చామని, దీనిపై వివరణ ఇచ్చేందుకు పిటిషనర్ కు అవకాశం ఉందని మున్సిపల్ తరఫు న్యాయవాది తెలిపారు. వాచ్ మెన్ గది నిర్మాణానికి అనుమతి తీసుకోవాల్సి ఉంది.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. నిబంధనల ప్రకారం వాచ్‌మెన్ గది నిర్మాణానికి నిబంధనల ప్రకారం అనుమతి ఉన్నప్పటికీ ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ పిటిషనర్ ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టారని, ఈ నెల 24లోగా షోకాజ్ నోటీసుకు వివరణ ఇవ్వాలని పిటిషనర్‌ను ఆదేశించింది. అంతే కాకుండా వాచ్‌మెన్ గది నిర్మాణాన్ని క్రమబద్ధీకరించేందుకు దరఖాస్తు చేసుకోవాలి. షోకాజ్ నోటీసుపై వివరణతో పాటు, పిటిషనర్ క్రమబద్ధీకరణ దరఖాస్తు (అప్లికేషన్) చేస్తే, దానిపై నిర్ణయం తీసుకునే వరకు ఎలువంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించారు. క్రీడాభివృద్ధిలో భాగంగా ఐఎంజీకి అప్పగించిన భూమిని రిజిస్ట్రేషన్ రద్దు చేయడంపై బాధ్యులైన అధికారులపై ఏం చర్యలు తీసుకున్నారని మరో కేసులో హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రయివేటు కంపెనీకి అప్పగించిన భూమికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఏకపక్షంగా భూముల బదలాయింపు కేసులో ప్రభుత్వమే దోషి అని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందన్నారు. చట్టం తెచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. వాదనల అనంతరం తదుపరి విచారణను ధర్మాసనం 28కి వాయిదా వేసింది.

# 99 మందితో టీడీపీ-జనసేన తొలి జాబితా

పరిస్థితిని తొలగించేందుకు ఎలాంటి అభ్యంతరాలు లేని సీట్లలో అభ్యర్థులను ప్రకటించారు. ఇప్పుడు ప్రకటించబోయే 118 స్థానాల్లో 94మంది తెలుగుదేశం అభ్యర్థులు ప్రకటించారు. 24 మంది జనసేన అభ్యర్థులు పోటీలో ఉంటారని చెప్పిన పవన్ కల్యాణ్ ఐదు స్థానాలనే ప్రకటించారు. రాష్ట్రంలో టీడీపీ జనసేనతో బీజేపీ పొత్తు ఖాయమైంది. కానీ ఇంకా దీనిపై బీజేపీ అధినాయకత్వం తేల్చడం లేదు. అందుకని వారితో సంప్రదించి కేడర్‌లో ఉత్సాహాన్ని నీరుగార్చకుండా మొదటి జాబితాను విడుదల చేశారు. తర్వాత పొత్తులపై క్లారిటీ వస్తే ఎంపీ అభ్యర్థులతో కలిసి తుది జాబితాను మార్చిలో ప్రకటించే అవకాశం ఉందని జనసేన, టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.

### 94 సీట్లలో పోటీ చేసే టీడీపీ అభ్యర్థుల జాబితా

ఇచ్ఛాపురం- బెందాళం అశోక్, టెక్కలి- అచ్చెన్నాయుడు, ఆముదాలవలస- కూన రవికుమార్, రాజాం- కొండ్రు మురళీ మోహన్, కురుపాం-తొయ్యక జగదీశ్వరి, పార్వతీపురం-విజయ్ బోనెల, సాలూరు-గుమ్మడి సంధ్యారాణి, బొబ్బిలి-బేబీ నాయన, గజపతినగరం-కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం- పూసపతి అదితి గజపతిరాజు, విశాఖ తూర్పు- వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ పశ్చిమ- గణబాబు, అరకు-దొన్నుదొర, పాయకరావుపేట-వంగలపూడి అనిత, నర్సీపట్నం- అయ్యన్నపాత్రుడు, తుని- యనమల దివ్య, పెద్దాపురం-చినరాజప్ప, అనపర్తి-నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముమ్మిడివరం-దాట్ల సుబ్బరాజు, పి.గన్నవరం-రాజేష్ మహాసేన, కొత్తపేట-బండారు సత్యానందరావు, మండపేట-వేగుళ్ల జోగేశ్వరరావు, రాజమండ్రి సిటీ-ఆదిరెడ్డి వాసు, జగ్గంపేట-జ్యోతుల నెహ్రూ, ఆచంట-పితాని సత్యనారాయణ, పాలకొల్లు-నిమ్మల రామానాయుడు, ఉండి-మంతెన రామరాజు, తణుకు-అరిమిల్లి రాధాకృష్ణ, ఏలూరు-బడేటి చంటి, చింతలపూడి-సొంగా రోషన్, తిరువూరు-కొలికపూడి శ్రీనివాస్, నూజివీడు-కొలుసు పార్థసారథి, గన్నవరం-యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ-వెనిగండ్ల రాము, పెడన-కాగిత కృష్ణప్రసాద్, మచిలీపట్నం-కొల్లు రవీంద్ర, పామర్రు-వర్ల కుమారరాజా, విజయవాడ సెంట్రల్-బోండా ఉమ, విజయవాడ తూర్పు-గద్దె రామ్మోహన్, నందిగామ-తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట- శ్రీరాం రాజగోపాల్, తాడికొండ-తెనాలి శ్రావణ్ కుమార్, మంగళగిరి-నారా లోకేష్, పొన్నూరు-ధూళిపాళ్ల నరేంద్ర, వేమూరు-నక్కా ఆనంద్ బాబు, రేపల్లె-అనగాని సత్యప్రసాద్, బాపట్ల-వేగేశ్న నరేంద్రవర్మ, ప్రత్తిపాడు-బుర్ల రామాంజనేయులు, చిలకలూరిపేట-ప్రత్తిపాటి పుల్లారావు, సత్తెనపల్లి-కన్నా లక్ష్మీనారాయణ, వినుకొండ-జీవీ ఆంజనేయులు, మాచర్ల-జూలకంటి బ్రహ్మారెడ్డి, యర్రగొండపాలెం-గూడూరి ఎరిక్సన్ బాబు, పర్చూరు-ఏలూరి సాంబశివరావు, అద్దంకి-గొట్టిపాటి రవికుమార్, సంతనూలపాడు-బీఎన్ విజయ్ కుమార్, ఒంగోలు-దామచర్ల జనార్ధన్, కొండపి-డోలా బాలవీరాంజనేయస్వామి, కనిగిరి- ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కావలి-కావ్యా కృష్ణారెడ్డి, నెల్లూరు సిటీ-పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్- కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గూడూరు-పాశం సునీల్ కుమార్, సూళ్లూరుపేట-నెలవల విజయశ్రీ, ఉదయగిరి-కాకర్ల సురేష్, కడప-మాధవీరెడ్డి, రాయచోటి-మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పులివెందుల-బీటెక్ రవి, మైదుకూరు-పుట్టా సుధాకర్ యాదవ్, ఆళ్లగడ్డ- భూమా అఖిలప్రియ, శ్రీశైలం-బుడ్డా రాజశేఖర్ రెడ్డి, కర్నూలు-టీజీ భరత్, పాణ్యం- గౌరు చరితారెడ్డి, నంద్యాల-ఎన్ఎండీ ఫరూక్, బనగానపల్లె-బీసీ జనార్ధన్ రెడ్డి, డోన్- కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, పత్తి కొండ-కేఈ శ్యాంబాబు, కోడుమూరు-బొగ్గుల దస్తగిరి, రాయదుర్గం-కాల్వ శ్రీనివాసులు, ఉరవకొండ-పయ్యావుల కేశవ్, తాడిపత్రి-జేసీ అస్మిత్ రెడ్డి, శింగనమల-బండారు శ్రావణి, కళ్యాణదుర్గం-సురేంద్రబాబు, రాప్తాడు-పరిటాల సునీత, మడకశిర-సునీల్ కుమార్, హిందూపురం-బాలకృష్ణ, పెనుకొండ-సవిత, తంబళ్లపల్లె-జయచంద్రారెడ్డి, పీలేరు-నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, నగరి-గాలి భానుప్రకాష్, గంగాధర నెల్లూరు-వీఎం థామస్, చిత్తూరు-గురజాల జగన్మోహన్, పలమనేరు-ఎన్. అమర్ నాథ్ రెడ్డి, కుప్పం-చంద్రబాబు నాయుడు.

### జనసేన అభ్యర్థులు పోటీ చేసే స్థానాలు

నెల్లిమర్ల : లోకం మాధవి, అనకాపల్లి: కొణతాల రామకృష్ణ, రాజానగరం : బత్తుల బలరామకృష్ణ, కాకినాడ రూరల్: పంతం నానాజీ, తెనాలి: నాదెండ్ల మనోహర్.

# ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

సీఎం రేవంత్ రెడ్డికి ధరణి కమిటీ నివేదిక సమర్పించింది. దరఖాస్తుల పరిష్కారానికి విధివిధానాలు రూపొందించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. తుది నివేదిక అందిన తర్వాత ధరణిలో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ ముఖ్యమంత్రికి నివేదించింది. గత ప్రభుత్వం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన రెవిన్యూ రికార్డుల నవీకరణతో నే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ధరణికి ప్రామాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవిన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లింది.

### వెయ్యి రూపాయల ఫీజు రైతులకు భారం

లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవిన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్ వో ఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి నివేదించారు.

### తుది నివేదిక ఆధారంగా సమస్యల పరిష్కారం

కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా రైతుల భూముల రికార్డుల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. అవసరమైతే చట్ట సవరణ చేయటం లేదా కొత్త చట్టం తీసుకు వచ్చే అంశాలను పరిశీలిద్దామని చెప్పారు. ధరణిలో ఇప్పుడున్న లోపాలు, సమస్యలన్నీ మరింత లోతుగా అధ్యయనం చేయాలని కమిటీకి సూచించారు. ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా దోషరహితమైన భూముల రికార్డులను నిర్వహించాలని సీఎం అన్నారు. అందుకు అవసరమైన పరిష్కారాలను కూడా అన్వేషించాలని కమిటీని కోరారు. ప్రభుత్వం తీసుకునే తదుపరి నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు అడ్డుకట్ట వేయటంతో పాటు కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఇప్పుడున్న పెండింగ్ దరఖాస్తుల్లో సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

### ఏజెన్సీపై సమగ్ర విచారణకు సీఎం ఆదేశాలు

ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న ఏజెన్సీపై సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సీసీఎల్ఏ అధ్వర్యంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన ఈ పోర్టల్ ను ప్రైవేటు ఏజెన్సీలకు ఎందుకు అప్పగించారని సీఎం ప్రశ్నించారు. రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల భూముల రికార్డులు మొత్తం విదేశీ కంపెనీల చేతుల్లో ఉన్నాయని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత గోప్యంగా ఉండాల్సిన భూముల డేటాను, ఆధార్, బ్యాంకు ఖాతాల వివరాలన్నీ ఏజెన్సీ దగ్గర ఉంచటాన్ని ముఖ్యమంత్రి తప్పు బట్టారు. భూముల రికార్డుల డేటాకు భద్రత ఉందా సురక్షితంగా ఉన్నట్టా లేనట్టా అని అనుమానాలు వ్యక్తం చేశారు. 2018లో టెక్నికల్, ఫైనాన్సియల్ బిడ్డింగ్, అర్హతల ఆధారంగా ఐఎల్ ఎఫ్ఎస్ అనే కంపెనీకి అప్పటి ప్రభుత్వం ధరణి పోర్టల్ డిజైన్ డెవెలప్మెంట్ ను అప్పగించిందని అధికారులు బదులిచ్చారు. ఆ కంపెనీ దివాళా తీసిందని, తర్వాత టెర్రాసిస్ అని పేరు మారటం, డైరెక్టర్లు అందరూ మారిపోవటం, తర్వాత వాటాలు అమ్ముకొని ఫాల్కాన్ ఇన్వెస్టెమెంట్ కంపెనీగా చేతులు మారటంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది.
బిడ్ దక్కించుకున్న కంపెనీ తమ ఇష్టానుసారంగా పేర్లు మార్చుకొని, ఏకంగా కంపెనీలనే మార్చితే ప్రభుత్వం ఎలా అంగీకరించిందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. భూముల రికార్డుల డేటాను ఎవరికి పడితే వారికి, విదేశీ కంపెనీలకు కూడా అప్పగించే నిబంధనలున్నాయా.. అని అధికారులను ముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2018లో రూ.116 కోట్లకు ధరణి టెండర్ దక్కించుకున్న కంపెనీ తమ వాటాలను దాదాపు పన్నెండు వందల కోట్లకు అమ్ముకోవటం విస్మయం కలిగించిందని సీఎం అన్నారు. మన రికార్డులన్నీ వాళ్ల దగ్గరే ఉన్నందున.. విలువైన భూములను పేర్లు మార్చుకోలేదని గ్యారంటీ ఏముందని ప్రశ్నించారు. కొన్ని సందర్భాల్లో అర్ధరాత్రి కూడా భూముల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయని, ధరణి పోర్టల్ నిర్వహణపై నియంత్రణ, అజమాయిషీ లేదా అని సీఎం రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు.

# ఐపీసీ, సీఆర్పీసీ స్థానంలో కొత్త క్రిమినల్ చట్టాలు

చెబుతున్నాయి. అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభలోనే మేనిఫెస్టోను సీఎం జగన్ ప్రకటిస్తారని అనుకున్నారు కానీ ప్రకటించలేదు. అధికారంలో ఉన్న పార్టీ కాబట్టి కొత్త మేనిఫెస్టో ప్రకటించాలంటే పాత మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేశామని నిరూపించుకోవాల్సి ఉంటుంది.

### అధికారంలో ఉన్న పార్టీ ఇచ్చే హామీలపై ప్రజల్లో ఆసక్తి ఉంటుందా.?

ఏపీలో ప్రధాన పార్టీలన్నీ మేనిఫెస్టోలపై దృష్టి పెట్టాయి. ఏపీలో ఇప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ తన అధికారాన్ని నిలబెట్టుకునేందుకు కసరత్తు చేస్తోంది. మేనిఫెస్టోపై ఇప్పటికే కసరత్తు పూర్తయిందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2019 ఎన్నికల్లో నవరత్నాలు పేరుతో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోను ప్రకటించారు. 26 అంశాలతో మేనిఫెస్టోను తీర్చిదిద్దింది కేవలం నాలుగు పేజీల్లో కుదించిన మేనిఫెస్టోను విడుదల చేశారు. ఆ పథకాలు ఆకట్టుకోవడంతో జనాలను వైసీపీకే పట్టం కట్టారు. మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలు అమలు చేసేందుకు వందకు వంద శాతం కృషి చేశామని ఇచ్చిన హామీ ప్రకారం నవరత్నాలు అమలు చేశామని చెబుతున్నారు జగన్.ఇప్పుడు ఎన్నికల ముంగిట మరోసారి జనాలను ఆకట్టుకునేందుకు కసరత్తు చేస్తున్నారు వైసీపీ అధినేత జగన్. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలతో పాటు మరికొన్ని హామీలతో మేనిఫెస్టో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

### కొత్త హామీలపై తీవ్ర కసరత్తు

ఈ సారి నవరత్నాలకు మించిన హామీలతో మేనిఫెస్టో సిద్ధం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం మేనిఫెస్టోపై జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, నిరుద్యోగులు, యువత, విద్యార్థులు ఇలా అన్ని రంగాల వారిని ఆకట్టుకునేలా మేనిఫెస్టోను రూపొందిస్తున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే పెన్షన్ 3 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ గత జనవరిలో మూడు వేలు చేసారు. ఇప్పుడు మరోసారి అధికారంలోకి వస్తే పెన్షన్‌ను 4 వేలకు పెంచుతామని హామీ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. ఏపీలో పెన్షన్ పొందే వారి సంఖ్య లక్షల్లో ఉంది. మరో వైపు ఏపీలో దాదాపు 70 లక్షల మంది రైతులు ఉన్నారు. వారందరినీ ఆకట్టుకునేలా రైతులకు కీలక హామీ ఇవ్వబోతున్నారని రుణ మాఫీ చేస్తామనే హామీలతో ప్రజల్లోకి వెళ్లబోతున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా మహిళా సంక్షేమానికి మరింత కృషి చేస్తామని డ్వాక్రా మహిళల కోసం కొత్త పథకాలు తీసుకొస్తామని మేనిఫెస్టోలో హామీల వర్షం కురిపించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా యువత, నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు జగన్ ప్రత్యేక హామీలు సిద్ధం చేసినట్లు చెబుతున్నారు వైసీపీ నేతలు. విజయానికి మేనిఫెస్టో బ్రహ్మాస్త్రంగా పనిచేస్తుందంటున్నారు వైసీపీ పెద్దలు.

### మేనిఫెస్టో, హామీల అమలుపై విపక్షాలు చేస్తున్న విమర్శలకు సమాధానం ఏమిటి.?

నవరత్నాల పేరుతో ఇచ్చిన మేనిఫెస్టోను 99.8 శాతం అమలు చేశామని వైసీపీ నేతలు ప్రకటిస్తున్నారు. అయితే కనీసం పదిహేను శాతం కూడా అమలు చేయలేదని టీడీపీ నేతలు లెక్కలు చెబుతున్నారు. మేనిఫెస్టోలో అత్యంత ముఖ్యమైన మద్య నిషేధం, సీపీఎస్ రద్దు, 45 ఏళ్లకే పింఛన్, మెగా డీఎస్సీ, ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ , అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బు ఇలా పదుల సంఖ్యలో హామీల్లో ఏ ఒక్కటీ అసలు అమలు చేయలేదని.. అంటున్నారు. ఇక ఇతర పథకాలు కూడా పాక్షికంగా అమలు చేశారని చెబుతున్నారు. అలాగే ప్రతిపక్షనేతగా జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసిననప్పుడు మధ్యలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చారు. వాటిని మేనిఫెస్టోలో పెట్టలేదు. మేనిఫెస్టోలో పెట్టని కారణంగా ఇవ్వలేదని ఎలా వాదిస్తారని పాదయాత్ర చేసినప్పుడు ఇచ్చిన హామీల సంగతేమిటని ప్రశ్నిస్తున్నారు. అయితే కొన్నింటిని అమలు చేయలేకపోయామని వాటిని ఎందుకు అమలు చేయలేకపోయామో ప్రజలకు చెబుతామని వైసీపీ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. సీపీఎస్ రద్దుపై తాము హామీ ఇచ్చినప్పుడు తమకు అవగాహన లేదని ఆయన ఓ సారి చెప్పారు. మద్య నిషేధం అనేది ఓ కలలాంటిదని కూడా విశ్లేషించారు. ఇక ఉద్యోగ క్యాలెండర్ విషయంలో.. వైసీపీ ఎదురుదాడి చేస్తోంది. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులను నియమించామని చెబుతోంది. ఇలాంటి అనేక అంశాలపై వైసీపీ ప్రజలకు సంతృప్తికర సమాధానాలివ్వాల్సి ఉంది.

### అధికారంలో ఉండే వారి మేనిఫెస్టోలకు విలువ తక్కువే

అధికారంలో ఉండే పార్టీలు హామీలు ఇస్తే ప్రజలు పెద్దగా విశ్వసించరు. ఇంత కాలం అధికారంలో ఉన్నారు కదా ఎందుకు అమలు చేయలేదు అనే ప్రశ్న వస్తుంది. అయితే ప్రకటించిన పథకాల్ని పనుల్ని సక్రమంగా సంతృప్త స్థాయిలో అమలు చేసి ఉంటే మాత్రం ప్రజలు నమ్మకం పెట్టుకునే అవకాశం ఉంది. తాము ప్రజలందరికీ మేలు చేశామని తమ పాలన నచ్చితేనే ఓటు వేయమని అడుగుతున్నామని వైసీపీ చెబుతోంది. మొత్తం మోసపూరిత పాలననే ఒక్క పథకాన్నీ నిజాయితీగా అమలు చేయలేదని టీడీపీ అంటోంది. మొత్తంగా రెండు పార్టీల మేనిఫెస్టోల యుద్ధం హైలెట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# లాస్య నందిత కారు ప్రమాదం కేసులో దర్యాప్తు వేగవంతం

అందులో భాగంగా ప్రమాదం జరిగిన సమయంలో అటుగా వెళ్లిన వాహనాల వివరాలను సేకరిస్తున్నారు. టిప్పర్ లేదా రెడిమిక్స్ ఢీకొట్టి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. హైప్రొఫైల్ కేసు కావడంతో లోతుగా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఇప్పటికే డ్రైవర్ ఆకాశ్‌ను మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టి అతడి వాంగ్మూలం తీసుకున్నారు. అతడి నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదం సమయంలో తనకు ఏం అర్థం కాలేదని, మైండ్ బ్లాక్ అయిందని పోలీసులకు ఆకాశ్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ప్రమాదం ఎలా జరిగిందో అర్థం అవ్వట్లేదని చెప్పాడు. సదాశివపేట దర్గా నుంచి హైదరాబాద్ వచ్చామని, లాస్య నందిత ఫుడ్ తినాలంటే హోటల్స్ వెతుక్కుంటూ వెళ్లామని వాంగ్మూలంలో పేర్కొన్నాడు. ఈ ప్రమాదంలో ఆకాశ్‌కు స్వల్ప గాయాలవ్వగా అతడు చికిత్స తీసుకుని కోలుకున్నాడు. అయితే ఆకాశ్ నిర్లక్ష్యంగా కారు నడిపి లాస్య నందిత మరణానికి కారణమయ్యాడంటూ ఎమ్మెల్యే కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆకాశ్‌పై సెక్షన్ 304ఏ కింద కేసు నమోదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# ఐపీసీ, సీఆర్పీసీ స్థానంలో కొత్త క్రిమినల్ చట్టాలు

శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం - 1872ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య చట్టాలు అమల్లోకి వస్తాయని కేంద్రం శనివారం తెలిపింది. ఈ కొత్త చట్టాలు జూలై 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని నోటిఫికేషన్ జారీ చేశారు.భారతీయ భావనతో మన న్యాయ వ్యవస్థ ఉండేలా కొత్త బిల్లులను రూపొందించామని, బానిసత్వ భావనల నుంచి విముక్తి కల్పించామని ఈ బిల్లులపై పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా తెలిపారు. గతేడాది ఆగస్టులో ఆయన ఈ మూడు బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం తర్వాత డిసెంబరు 25న రాష్ట్రపతి సంతకంతో ఈ బిల్లులు చట్టరూపం దాల్చాయి. నేర న్యాయ వ్యవస్థలో సమగ్ర మార్పులతో కొత్తగా నేర చట్టాలను తీసుకొచ్చామని అమిత్ షా గతంలోనే చెప్పారు. కొత్త చట్టాల్లో ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనం ఇచ్చారు. రాజద్రోహం లాంటి కొన్ని పదాలను తొలగించారు. దేశానికి వ్యతిరేకంగా జరిగే దాడులను చేర్చారు. పాత చట్టంలో హత్యను 302 సెక్షన్‌లో పేర్కొనగా కొత్త చట్టంలో దాన్ని 101 సెక్షన్‌గా పెట్టారు. పాత చట్టంలో అత్యాచారానికి సంబంధించిన శిక్షలు 375, 376 సెక్షన్లలో ఉండేవి. కొత్త చట్టాల్లో దీన్ని సెక్షన్ 63లో పేర్కొన్నారు. అదేవిధంగా కిడ్నాప్‌నకు పాత చట్టంలో 359వ సెక్షన్ ఉండగా కొత్త చట్టంలో దాన్ని సెక్షన్ 136 కింద పేర్కొన్నారు.

# సమ్మక్క సారలమ్మ వానప్రవేశం

సమ్మక్కను గద్దెపైకి చేరుకున్నారు. తల్లులు గద్దెలపై కొలువుదీరగా అశేష భక్తజనం తరలివచ్చి మొక్కులు సమర్పించారు. భక్తులు పోటెత్తడంతో మేడారం జనజాతరను తలపించింది. భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి.. బంగారం తులాభారం, మొక్కులు సమర్పించారు. శనివారం ఇద్దరు తల్లులు సాయంత్రమే వన ప్రవేశం చేశారు. మేడారం గద్దెపై నుంచి చిలుకలగుట్టకు సమ్మక్క చేరుకుంది. కన్నెపల్లికి సారలమ్మ, పూనుగొండ్లకు పగిడిద్దరాజు, కొండాయికి గోవిందరాజు తిరిగి పయనమయ్యారు. వన దేవతలు గద్దెలను వీడుతున్న సమయంలో మేడారంలో వర్షం కురిసింది. దీన్ని శుభసూచకంగా భావించిన భక్తులు జయజయ ధ్వానాలు చేస్తూ గిరిజనదేవతలకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం జాతర నాలుగు రోజుల పాటు కనులపండువలా సాగింది. జాతరలో కీలక ఘట్టమైన సమ్మక్క 7.27గంటలకు వనప్రవేశం చేయడంతో జాతర పరిసమాప్తమైంది.

# బికినీలో అదరగొట్టిన సమంత

టాలీవుడ్ అగ్ర హీరోయిన్ సమంత మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తరుచూ తన రొటీన్ లైఫ్ ఫొటోలను అభిమానులతో పంచుకునే సమంత తాజాగా విడుదల చేసిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో పెద్ద రచ్చనే లేపుతున్నాయి. ప్రస్తుతం మలేసియాలో ఓ గ్రాండ్ రిసార్ట్‌లో వేకేషన్ ఎంజాయ్ చేస్తున్న సమంత అక్కడ ఓ చిన్న పాండ్‌లో బికినిలో స్విమ్ చేస్తూ దిగిన ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయగా క్షణాల్లోనే తెగ వైరల్‌గా మారాయి. దీంతో చాలామంది హాలీడేస్ ఎంజాయ్ చేయండి అంటూ కామెంట్స్ పెడుతుండగా మరికొందరు సమంత ఏంటి విడాకుల తర్వాత రోజురోజుకు గ్లామర్ డోస్ పెంచుతుందంటూ నోరెళ్ల బెడుతున్నారు. ఇదిలాఉండగా అనారోగ్య సమస్యలతో ట్రీట్మెంట్ తీసుకున్న సమంత ప్రస్తుతం బయటి దేశాల్లో ఎక్కువగా గడుపుతూ విశ్రాంతి తీసుకుంటుంది. ఇక ఆమె తాజాగా నటించిన బాలీవుడ్ వెబ్ సిరీస్ సిటాడెల్ త్వరలో విడుదల కానుంది.



# టిల్లుస్క్వేర్‌లో అనుపమ అందాల ఆరబోత

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ అనుపమ పరమేశ్వరన్ హీరోహీరోయిన్లుగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తోన్న చిత్రం 'టిల్లు స్క్వేర్' మల్లిక్‌రామ్ దర్శకుడు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ సినిమా ఓటీటీ రైట్స్ రికార్డ్ ప్రైస్‌కు అమ్ముడయినట్లుగా తెలుస్తోంది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ ఈ సినిమా ఓటీటీ హక్కులను రూ. 35 కోట్లకు సొంతం చేసుకున్నట్లుగా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. ఇది నిజమైతే మాత్రం ఈ మధ్యకాలంలో ఏ యంగ్ హీరోకి లేని రికార్డ్‌ను సిద్ధు జొన్నలగడ్డ క్రియేట్ చేసినట్లే. ఎలా అంటే, ఈ మధ్య కాలంలో ఏ కుర్ర హీరో చిత్రానికీ ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడవలేదు. 'డీజే టిల్లు' సక్సెస్ తర్వాత వస్తున్న ఈ సీక్వెల్‌పై మంచి అంచనాలు అయితే ఉన్నాయి కానీ.. ఈ రేంజ్‌లో ఓటీటీ హక్కులు అమ్ముడవుతాయని మాత్రం ఎవరూ ఊహించి ఉండరు. అందుకు కారణం మాత్రం అనుపమ అందాలే అని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమ.. ఈ సినిమా విషయంలో మాత్రం ఓ రేంజ్‌లో రెచ్చిపోయి కనిపిస్తోంది.

ప్రేమికుల రోజున విడుదలైన ట్రైలర్‌లో ఆ విషయం స్పష్టంగా తెలిసిపోయింది. ట్రైలర్ తర్వాత ఈ సినిమా స్వరూపమే మారిపోయింది. అది ఇలా హక్కుల రూపంలో కనిపిస్తోంది. సిద్ధు జొన్నలగడ్డ కూడా తనదైన నటనతో మరోసారి సినిమాపై అంచనాలను పెంచేశారు. ట్రైలర్‌లో ఆయన చెప్పే ఒక్కో డైలాగ్.. కిర్రాక్ అన్నట్లుగా ఉంది. మొత్తంగా అయితే.. ఓటీటీ రైట్స్‌తో 'టిల్లు స్క్వేర్' మరోసారి వార్తలలో వైరల్ అవుతోంది. మార్చి 29న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మరి ట్రైలర్‌తో ఇంత హీట్ పుట్టించిన అనుపమ.. సినిమాలో ఇంకేం చేసి ఉంటుందో తెలియాలంటే మాత్రం.. మార్చి 29 వరకు వెయిట్ చేయక తప్పదు.



# సరిపోదా శనివారం నాని ఫస్ట్ లుక్




నానిహీరోగా నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకుడు. డి.వి.వి.ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై డి.వి.వి. దానయ్య నిర్మిస్తున్నారు. శనివారం నాని పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. నానికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ నిర్మాణ సంస్థ సమవర్తి.. సమవర్తి అంటూ ఇందులో నాని సూర్య అనే పాత్రలో నటిస్తున్నాడు. 'కోపాలు రకరకాలు. ఒక్కో మనిషిలో ఒక్కోలా ఉంటుంది. కానీ ఆ కోపాన్ని క్రమబద్ధంగా, ఓ పద్ధతిగా వారంలో ఒక్కరోజు మాత్రమే చూపించే పిచ్చి నా కొడుకుని చూశారా? నేను చూశా... పేరు సూర్య... రోజు శనివారం' అంటే హీరో పాత్రను ప్రతినాయక పాత్ర పోషిస్తున్న ఎస్.జె.సూర్య పరిచయం చేశారు. గ్లింప్స్‌లో హీరో ఇంట్రడక్షన్ ఇచ్చిన తీరు బావుంది. నాని మాస్ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. ప్రియాంక ఆరుళ్ మోహన కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజాయ్ సంగీతం అందిస్తున్నారు. చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.

# ముగ్గురు భామల క్రూ




బాలీవుడ్ భామలు టబు, కరీనా కపూర్ ఖాన్, నేషనల్ అవార్డు విన్నర్ కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'క్రూ'. లూట్‌కేస్' ఫేమ్ రాజేష్ కృష్ణన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఏక్తాకపూర్, రియాకపూర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మార్చి 29న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ముగ్గురు ఎయిర్ హోస్టేస్ గెటప్‌లో కనిపిస్తున్నారు. టబుతో ప్రమాదం అని, కరీనాను దొంగ అని, కృతి సనన్‌ను నకిలీ అని పోస్టర్స్‌కు క్యాప్షన్ ఇవ్వడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఎయిర్‌హోస్టేస్‌గా పనిచేస్తున్న ముగ్గురు మహిళల జీవితం ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. ఇక ఈ చిత్రంలో పంజాబీ యాక్టర్ దిల్జీజ్ దోసాంజ్, కపిల్ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఆపరేషన్ వాలంటైన్ విజయం కోసం వరుణ్ ఎదురుచూపు

విజయం కోసం పరితపిస్తున్న యువనటుల్లో మెగా కుటుంబం నుండి వచ్చిన వరుణ్ తేజ్ ఒకరు. వరుణ్ కి ఒక మంచి బ్రేక్ వచ్చి చాలా సంవత్సరాలు అయింది. ఐదేళ్ల క్రితం చేసిన 'గద్దలకొండ గణేష్' అనే సినిమా పరవాలేదు బాగానే ఆడింది అని అన్నారు, అంతే ఆ తరువాత వరుణ్ కొన్ని సినిమాలు చేసినా విజయం మాత్రం వరించలేదు. ఆ సినిమా తరువాత పాండెమిక్ రావటం, కొంచెం విరామం తీసుకోవటం జరిగింది. 'గద్దలకొండ గణేష్' చేసిన మూడేళ్ళ తరువాత 'ఘని' అని బాక్సింగ్ నేపథ్యంలో వచ్చిన సినిమా చేశారు, కానీ అది తీవ్ర నిరాశే మిగిల్చింది. విడుదలైన రెండో రోజుకే ఆ సినిమాని కొన్ని థియేటర్స్ నుండి తీసేసారు. ఆ తరువాత వరుణ్ ఎక్కువ సినిమాలు ఒప్పుకోలేదు అనే చెప్పాలి. ఆ తరువాత వచ్చిన 'ఈ3: ఫన్ అండ్ ఫ్రస్ట్రేషన్' ముందు వచ్చిన 'ఎఫ్ 2' కి సీక్వెల్ గా వచ్చింది. ఇందులో వెంకటేష్ ఇంకో కథానాయకుడిగా వేశారు, కానీ ఈ సినిమా







మొదటి సినిమా అంత విజయం సాధించలేదనే చెప్పాలి. గత సవంత్సరం 'గాండీవధారి అర్జున' అనే గూఢచారి, యాక్షన్ నేపథ్యం వున్న సినిమా చేశారు. ప్రవీణ్ సత్తారు దీనికి దర్శకుడు. అయినా ఈ సినిమా కూడా డిజాస్టర్ గా నిలిచింది. గత సంవత్సరం తన సహచరి నటి లావణ్య త్రిపాఠి ని వివాహం చేసుకున్నారు. ఇప్పుడు 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇది తెలుగు, హిందీ భాషల్లో విడుదలవుతోంది. ఇది ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో కొన్ని నిజ సంఘటనల ఆధారంగా మలిచిన చిత్రం అని చెపుతున్నారు. దీనికి హిందీ దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహించారు. అయితే ఇది మరి తెలుగు ప్రేక్షకులకు ఆసక్తికరంగా ఉంటుందా అని ఒక చిన్న సందేహం అని పరిశ్రమలో టాక్. అలాగే ఈ సినిమా వార్ నేపథ్యం కూడా ఉంటుంది అని చెపుతున్నారు.ఇలాంటి నేపథ్యం వుండే సినిమాలు తీసేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి, ఇంతకు ముందు వరుణ్ తేజ్ 'అంతరిక్షం' అనే సినిమా ఒకటి చేశారు. కానీ ఇది ప్రేక్షకులకి అంతగా ఎక్కలేదు.

మరి ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమా తెలుగు ప్రేక్షకులకి ఆసక్తికరంగా ఉంటుందా? ఎందుకంటే ఈ సినిమా టైటిల్ ఇంగ్లీష్ లో వుంది, మరి ఇలాంటి టైటిల్ పెడితే మాస్ ప్రేక్షకులు థియేటర్స్ కి వస్తారా అని ఒక సందేహం కూడా వుంది అని చర్చ. అదీ కాకుండా ఈమధ్య పాన్ ఇండియా కథలంటూ తెలుగు నటులు చాలామంది ప్రయత్నాలు చేశారు, కానీ ఎవరూ సఫలం కాలేదు. మరి వరుణ్ సినిమా ఎంతవరకు విజయం సాధిస్తుందో చూడాలి. ఈ సినిమా మార్చి 1 న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాకి ప్రచారాలు కూడా బాగానే చేస్తున్న వరుణ్ తేజ్ కి ఇప్పుడు ఒక మంచి విజయం కావాలి, అందుకోసం ఎదురుచూస్తున్నారు, ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అతనికి ఆ బ్రేక్ ఇస్తుందని ఆశిద్దాం!

# తెలంగాణ రియల్ ఎస్టేట్ ధరలు ధమాల్






- సగానికిపైగా తగ్గిన భూముల ధరలు
- సామాన్యులకు అందుబాటులోకి భూముల రేట్లు
- పలు జిల్లాల్లో రూ.20 లక్షలకే ఎకరం పొలం
- వ్యవసాయానికి పుంజుకుంటున్న భుములు
- కాంగ్రెస్ సర్కారుపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- బెంబెలెత్తిపోతున్న రియల్ బ్రోకర్లు, పైరవీకారులు

**(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో)**

తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఇప్పుడిప్పుడే అదుపులోకి వస్తోంది. గత 10 ఏళ్లుగా రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిన కేసీఆర్ సర్కార్ కృత్రిమంగా భూముల ధరలు భారీగా పెరిగేందుకు కృషి చేశారు. ఎక్కడికక్కడ రియల్ వెంచర్లు వేసి కులపోళ్లకు, అయిన వాళ్లకు, పార్టీ పైరవీకారులకు ప్రాజెక్టులు అప్పగించారు.అయితే ఇదంత గతం. కాంగ్రెస్ సర్కారు ఏర్పడి మూడు నెలలు కావొస్తుండటంతో రాష్ట్రంలో రియల్ రంగం రియల్ గా నడుస్తోంది. ఫేక్ ధరలు అదుపులోకి వస్తోంది. దీంతో సామాన్య ప్రజానీకం సర్కారుపై నమ్మకంతో ఉన్నారు. గతంలో పల్లెల్లోనూ ఎకరం భూమి కొనాలంటే రూ.30 నుంచి 50 లక్షలకుపైగా వెచ్చించాల్సి వచ్చేది. ప్రస్తుతం ధరలు అదుపులోకి రావడంతో రూ. 20 లక్షల వరకే ఎకరం భూమి అందుబాటులోకి వచ్చింది. దీంతో రేవంత్ ప్రభుత్వం కృషి ప్రజలను మెప్పిస్తోంది. ఓ వైపు ప్రభుత్వ పథకాలు, మరోవైపు మహిళలకు ప్రత్యేకమైన స్కీములు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. ఇంకోవైపు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో ప్రజలు కాస్త కోలుకోగలుగుతున్నారు. గత పదేళ్లుగా జరిగిన విధ్వంసాన్ని నెమ్మదిగా భర్తీ చేసుకుంటూ వస్తోంది కాంగ్రెస్ సర్కారు. ఉదాహరణ గత ప్రభుత్వ హయాంలో యాదగిరిగుట్ట అభివృద్ధి పేరిట ప్రజాధనాన్ని విపరీతంగా కేటాయించారు. కానీ అవి ఎలా ఖర్చు పెట్టారో ఇప్పటికీ ఎవ్వరికీ తెలియదు. చాలా మంది పార్టీ పవర్ బ్రోకర్లు వైటీడీఏ బోర్డుకు నిధుల కేటాయింపులు జరపకముందే అక్కడ రియల్ వెంచర్లు ఏర్పాటు చేసి ప్రజలను దోపిడీకి తెరతీశారు. అలాంటి చోట కాంగ్రెస్ ప్రభుత్వ పుణ్యంతో ప్రస్తుతం రూ.20 లక్షలకే ఎకరం అందుబాటులో ఉండటంతో మళ్లీ పాత రోజులు వచ్చేశాయన్న సంతోషంలో ప్రజలున్నారు. ఈ మేరకు ప్రభుత్వం కృత్రిమ ధరలకు కల్లెం వేస్తోంది. మరోవైపు గుట్ట మీదకు ఆటోలను అనుమతిస్తూ ఇటీవలే సర్కారు తీసుకున్న నిర్ణయం పట్ల సర్వాత్రా సంతోషం వ్యక్తమవుతోంది.

రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల ఎకరం భూమి రేట్లు తగ్గుముఖం పడుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో కృత్రిమంగా పెంచిన భూముల ధరలు భారీగా తగ్గుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల ధరలు సైతం అందుబాటులోకి తీసుకురావాలని, అడ్డగోలుగా పెంచేసిన కృత్రిమ రేట్లను పూర్తిగా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ పేరుతో వ్యవసాయ భూములను నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లగా మార్చి పంటలు పండుకుంటూ చేయడంతో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి గతంలో హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో ఆకుకూరలు కూరగాయలు భారీగా పండించేవారు దానితో చాలా తక్కువ ధరలకే ప్రజలకు కూరగాయలు లభించేవి రియల్ ఎస్టేట్ పేరుతో ఎక్కడపడితే అక్కడ అనధికారికంగా వెంచర్లు చేసి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు

ఇప్పుడు నగరం చుట్టుపక్కల ఎవరు ఇల్లు కట్టుకోలేరు అటు పంటలు పండించలేరు ఇలా గత ప్రభుత్వం ప్రజల జీవనానికి కాకుండా ధనానికి ప్రాధాన్యత ఇవ్వడంతో నగర చుట్టుపక్కల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది ప్రస్తుతం భూముల రేట్లు భారీగా తగ్గడంతో చాలామంది వ్యవసాయం కి పూనుకుంటున్నారు.

## ఎకరం భూమి ధరలు

- వరంగల్ - రూ.25 లక్షలు
- యాదగిరిగుట్ట - రూ.20 లక్షలు
- బీబీనగర్ - రూ.26 లక్షలు
- పెద్దపల్లి - రూ.17 లక్షలు
- మంచిర్యాల - రూ. 20 లక్షలు
- ఖమ్మం - రూ.25 లక్షలు
- కరీంనగర్ - 27 లక్షలు
- ఆదిలాబాద్ - 15 లక్షలు
- ఆసిఫాబాద్ - 10 లక్షలు
- మహబూబ్ నగర్ - రూ. 15 లక్షలు
- నాగర్ కర్నూలు - రూ.13 లక్షలు
- రంగారెడ్డి - రూ.25 లక్షలు

# పాక్‌పై ఇరాన్ సైనిక దాడి

## - రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం

**బలూచిస్తాన్, (ప్రశ్న న్యూస్):** ఇరాన్ పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాకిస్థాన్ భూభాగంలో ఇరాన్ మరోసారి సైనిక దాడిని నిర్వహించింది. ఇరాన్ సైనిక బలగాలు ప్రముఖ 'జైష్ అల్ అదిల్' మిలిటెంట్ గ్రూప్ కమాండర్ ఇస్మాయిల్ షాబక్ష్ పాకిస్తాన్ భూభాగంలో హత్య చేశారు. 2012లో ఏర్పాటైన 'జైష్ అల్ అదిల్'ని ఉగ్రవాద సంస్థగా ఇరాన్ గుర్తించింది. గత కొన్ని సంవత్సరాలుగా 'జైష్ అల్ అదిల్' ఇరాన్ భద్రతా దళాలపై అనేక దాడులు జరిపింది. డిసెంబరులో సిస్తాన్-బలూచిస్తాన్‌లోని ఒక పోలీసు స్టేషన్‌పై దాడి చేయగా. దాదాపు 11 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినందుకు జైష్ అల్-అద్ల్ బాధ్యత వహించాడు. ఉగ్రవాద సంస్థకు చెందిన రెండు ప్రధాన కార్యలయాలపై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ పాకిస్థాన్‌లు పరస్పరం దాడులు జరిపాయి. పాకిస్తాన్, ఇరాన్‌ల భద్రతా సహకారాన్ని విస్తరించడానికి పరస్పరం అంగీకరించాయని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఈ ఒప్పందాన్ని పాక్ విదేశాంగ మంత్రి జలీల్ అబ్బాస్ జిలాండ్ అతని ఇరాన్ కౌంటర్ హెూస్సేన్ అమీర్-అబ్దొల్లాహియాన్ పాక్ విదేశాంగ కార్యాలయంలో ప్రకటించారు. ఇరు దేశాలు తమ తమ ప్రాంతాల్లో ఉగ్రవాదంపై పోరుకు, పరస్పరం ఆందోళనలు తగ్గించుకునేందుకు అంగీకరించాయని ఆయన తెలిపారు. హమాస్-ఇజ్రాయెల్ ఘర్షణలతో ఇప్పటికే ఉద్రిక్త సమయంలో ఇరాన్-పాక్ ఘర్షణపై ఆందోళన వ్యక్తమవుతోంది.


# పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచని పటాన్ చెరు

## - బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు



**సంగారెడ్డి,(ప్రశ్న న్యూస్):** పాలకుల చిత్తశుద్ధి లోపంతోనే ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం పఠాన్ చెరు ఏలాంటి అభివృద్ధి చెందలేదని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘుందన్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఈదుల నాగులపల్లిలో రైల్వే టెర్మినల్ భూసేకరణ వద్దే ఆగిపోవటం విచారకరమన్నారు. 153 కిలోమీటర్ల రింగ్ రోడ్డు నిర్మాణం సాధ్యమైనా కొల్లూరు వద్ద కిలోమీటర్ సర్వీస్ రోడ్డును ఇవ్వలేకపోవటం బాధాకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి రియల్ ఎస్టేట్ మీద ఉన్న ప్రేమ సర్వీస్ రోడ్డు నిర్మాణం పై లేదని మండిపడ్డారు. పటాన్ చెరులో గొప్ప లాండ్ బ్యాంకు ఉన్నా ఐటి సెజ్ అభివృద్ధి చేయలేదన్నారు. లక్డారంలో క్రషర్లు రూపంలో గుట్టలను, కొండలను కరిగించేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకే ప్రజలు పట్టం కడతారని రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# ఏజెన్సీ చట్టాలు అక్రమార్కులకు చుట్టాలా.?



- యదేచ్ఛగా చట్టాల ఉల్లంఘనలు. - గిరిజన చట్టాలకు రక్షణ కరువు.
- ఇష్టానుసారంగా ప్రభుత్వ భూముల ఆక్రమణలు
- చట్టవిరుద్ధంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు.
- రెండు వందలకు పైగా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు.
- చోద్యం చూస్తున్న అధికారులు, పండగ చేసుకుంటున్న అక్రమార్కులు.



**భద్రాచలం ప్రతినిధి(ప్రశ్న న్యూస్)** ప్రకృతి పచ్చదనంతో, దట్టమైన అడవులతో, కొండ కోనలతో, జాలువారే జలపాతాలతో, మైమరి పించే ప్రకృతి అందాల మధ్య చెంగు చెంగున ఎగిరే జింకలు, పక్షుల కిలకిల రాగాలు, భీకరంగా గర్జించే వన్య మృగాలతో, తరగని అటవీ సంపదతో, ప్రకృతి అందించిన ఆయుర్వేద వన మూలికలతో, గోదావరి నదినే మెడలో హారంగా వేసుకున్నదా అనే అంత సౌందర్యంగా అలలారుతుంటుంది ఏజెన్సీ ప్రాంతం. వీటితో పాటే అరుదైన జన జాతి సంపద ఉంటుంది. అదే భారత దేశ ఆదిమజాతి ఆదివాసీ ప్రజలు కొండకోనల్లో బ్రతుకుతూ, జంతువులను వేటాడుతూ, అటవీ భూములను సాగు చేసుకుంటూ, అటవీ సంపదే జీవనాధారంగా, అడవులు, నీటి ప్రవాహ పరిసర ప్రాంత పరిసరాల్లో జీవించే అమాయక ఆదివాసీల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేయడం జరిగింది. వీటినే గిరిజన చట్టాలు అనగా ఏజెన్సీ చట్టాలు అంటారు. ఈ చట్టాల ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలోని సమస్త హక్కులు గిరిజనులవే. వీటిలో ముఖ్యమైనవి 1/70 చట్టం, పీసా చట్టం, వాల్టా చట్టం, ఎల్ టిఆర్ ఇలా అనేక చట్టాలు ప్రత్యేకంగా రూపొందించడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో ఎన్ని చట్టాలు ఉన్న అవి పేరుకి మాత్రమే,



ఆదిమ తెగల ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే ఆ ప్రాంత భూమి మీద సర్వ హక్కు లు ఉండాలనే ఉద్దేశంతో కొన్ని చట్టాలు ఏర్పాటు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసిన తరువాత భూమి మీద హక్కుగిరిజనులదే. కానీ ఇక్కడ గిరిజనులకు భూమి లేదు, హక్కులు లేవు. అక్రమార్కులకు ప్రభుత్వ భూమి, పట్టా భూమి అనే తేడా లేకుండా కనిపిస్తే ఖజ్జానే జాగ దొరికితే పాగానే చట్టాలను గౌరవించరు. చట్టాలకు తూట్లు మాత్రం పెడతారు. గిరిజనుల భూమికంటే, ఆక్రమించుకున్న భూమి ఎక్కువ. పేరు గొప్ప, ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది గిరిజనుల పరిస్థితి. వారు, వీరు అనే తేడా లేకుండా అందరూ ఆక్రమణలకు పాల్పడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎటు వంటి ఆర్థిక లావాదేవీలు నిర్వహించేందుకు అనుమతులు లేవు. కానీ ప్రైవేట్ చిట్ ఫండ్స్, బ్యాంకింగ్, వడ్డీ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లు తుంటుంది. 1/70 చట్ట పరిధిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్య నేరం కానీ ఎక్కడ చూసిన భారీ భవంతులు దర్శనమిస్తాయి. పెద్ద పెద్ద పట్టణాలలో లేని బహుళ అంతస్తుల నిర్మాణాలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండటం విశేషం.. పట్టణాలలో నిర్మిస్తే రిజిస్ట్రేషన్ టాక్స్ కట్టాల్సి ఉంటుంది. ఇక్కడ భూములకు, ఇండ్లకు, రిజిస్ట్రేషన్ అవసరం లేదు. అందుకే ఈ ప్రాంతంపై అక్రమార్కులకు మక్కువ. అడపా దడపా అధికారు లు ఎల్ టి ఆర్ కేసులు పెట్టినా, అది నామ మాత్రమే.. చట్ట పరంగా వీరికి ఎటువంటి నష్టం జరుగదు. జరిగిన దాఖలాలు లేవు. అంతా ధన మయం ఏ ఒక్క ప్రజా ప్రతినిధి, అధికారి పట్టించుకోరు. ప్రజా ప్రతినిదులకు ఓట్లు కావాలి. కొంతమంది అధికారులకు నోట్లు కావాలి. చట్టాలు ఎటుపోతే మాకేమీ నష్టం అనేలా ఉంటుంది వీరి వ్యవహార శైలి. అడవులు, వనరులు, గుట్టలు, మెట్టలు ఏది వదలకుండా ధ్వంసం చేశారు. చట్టాలను అపహాస్యం చేశారు. ఎంతోమంది ప్రకృతి, పర్యావరణ ఉద్యమ కారులు, మేధావులు, ఆదివాసీ, ప్రజా సంఘాలు ఈ విషయాలపై ఎన్ని పోరాటాలు చేసిన చెవిటి వాళ్ల ముందు శంఖం ఊదినట్లే ఉంది పరిస్థితి. చట్టాలు అక్రమార్కులకు చుట్టాలుగా మారాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. చట్టాలను గౌరవించకపోతే న్యాయస్థానం ద్వారా శిక్ష పడుతుంది అనే భయం లేనంతవరకు అక్రమార్కులు ఇలా బరితెగిస్తూనే ఉంటారు. ఏజెన్సీ ప్రాంతమైన నాన్ ఏజెన్సీ ప్రాంతమైన తప్పు చేసినప్పుడు శిక్షపడేలా న్యాయస్థానాలు చేయగలిగితే చట్టాలు చేసే చట్టసభలకు విలువ ఉంటుంది.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588